# దయాళ్ స్వరూప్
# నందాభాయిజీ మహారాజ్
# జీవన చరితామృతం

ఉర్దూమూలం

**పరమ సంత్ యోగ్**
**దయాళ్ ఆనంద్ మహారాజ్**

అనువాదం


**వాసాల మల్లయ్య**

ప్రోత్సాహకులు

**దయాళ్ శివమంగళ్‌సింగ్ మహారాజ్**

ప్రచురణ

**శివసాహిత్య ప్రకాశన మండలి**
మానవతా సమాజం ( హ్యూమన్ సొసైటీ )
ప్లాట్ నెం. 7, రాధాస్వామి ధామ్
వెస్ట్ మారేడ్‌పల్లి, ఏ.ఓ.సి. గేట్,
సికింద్రాబాద్.



HAZUR NANDU BHAIJI MAHARAJ

పరమ దయాళ్, హుజూర్ నందు భాయిజీ మహారాజు,
నిజామాబాద్ (ఆం.ప్ర).

परम दयाल, हुजूर नंदु भाईजी महाराज, निजामाबाद (आं.प्र)

# హారతి

మంగళం గురుదేవ మూరతి, మంగళం పద పంకజం
మంగళం అవ్యక్త అనుపమ, మంగళం భవ గంజనం
మంగళం ధుర్‌పద నివాసీ, మంగళం జన రంజనం
మంగళం నిర్వాణ్ సత్‌గతి, మంగళం జన రంజనం
మంగళం జ్ఞానా స్వరూపమ, మంగళం ఆనంద రూప్
మంగళం చైతన్య సదనమ, మంగళం సత సత్యభూప్
మంగళం యోగేంద్రమాయా, తీత మంగళ దాయకం
మంగళం సంసార సారమ, అద్భుతమ్ ముని నాయకం
మంగళం త్రైగుణరహిత, అపరోక్ష ప్రోక్ష నివాసనం.
మంగళం త్రైకాల జ్ఞాతా, మంగళం భవ నాశనం
ఆది కారణ మూలకారణ, మధ్య ఆది అనంత జో
మంగళం కరుణా సదన శుభ, తత్వపరమ్ జగత్ ప్రభో
ఆప్ ప్రకటే ఇస్ జగత్‌మే, జీవ కాజ్ సుధార్ నే
శబ్ద నావ్ బనాయె సుందర్, జీవ దుఃఖిత ఉబార్ నే
ప్రాణ్ తన్ మన్ కర్మవాణీ, సబ్ హైం అర్పణ్ కీజియే
మైహూం శరణాగత్ తుమ్హారా దాస్ అపనా కీజియే
రాధాస్వామి రాధాస్వామి రాధాస్వామి జప్ సదా
త్యాగ్ జగ్ కే మోహ ధంధే పా పాంవు భక్తి సంపదా

—•—

మంగళం గురుదేవ మూరతి – మంగళం పద పంకజం
మంగళం త్రైలోక స్వామి – మంగళం జనరంజనం
ధన్యమాయె ! నీదు మహిమ ధన్య అద్భుత జ్ఞానము
నీదు పాద కమల మందే సద్గతి నిర్వాణము
రాధాస్వామి భక్తి నొసగి బంధ ముక్తి చేయుము
దయతో మమ్ము నీలో జేర్చి భవ జలధిని దాటించుము.

# మంగళాచరణము

ఓం గురుదేవ మహా ! జయ జయ జయ గురుదేవా
పరమ దయాళా పావన చరిత, మంగళ మిదె దేవా

శుభ మంగళమిదె దేవా

ఆది, అనాది, యుగాదివి నీవే జగదాధారివయా
పరబ్రహ్మ, పరమేశ్వర పరంజ్యోతి వీవె

॥ఓం గురుదేవా మహా॥

సత్య పురుషుడవు, సద్గురుదాత చిదానందమూర్తి,
మంగళమయ శుభ మంగళదాత మంగళ మిదె దేవా

॥ఓం గురుదేవ మహా॥

జాగ్రత్స్వప్న, సుషుప్తి కతీతము, ధామము నీ వాసము

పరమ ధామము నీ వాసము

మము పాలించుట కరుదెంచితివా, పరమ దయాళుడవై

"ఆనంద దయాళుడవై"

భక్తి, జ్ఞాన ప్రయుక్తులు జూపెడి, జ్యోతిని వెలిగించి,

"జ్ఞాన జ్యోతిని వెలిగించి"

భవ బంధాలను బాపి, ధామము చేర్చవయా
"గురుధామము జేర్చవయా" ॥ఓం గురు॥

—o—

# ప్రార్థన

దీనబంధు దయాసాగర చూపుము మాపై దయా
జగతి యందలి మోహమాయా మమ్ము వదలి పోవగా
శుద్ధ తనువు, శుద్ధ మనస్సు, శుద్ధిగా మము చేయుము
భువికి మేలు చేయునట్లు, మాకు మేలు చేయుము
మనస్సు - వాక్కు, కర్మచేత మేము నీదు దాసులం
పాద కమలము భక్తి పొంది పాదముల కడ నుందుము

# సంత్ మార్గము లేదా
# రాధాస్వామి మార్గము

సంత్ యనగా పవిత్రుడు, పూర్ణపురుషుడు, పరిపూర్ణయోగి. అంతకు మించి ఏమియులేదు. పరిపూర్ణత సాధించే మార్గమే సంత్ మార్గము అదే రాధాస్వామి మార్గము. సంకుచితత్వము ఈర్ష్య, ద్వేషము వున్నవాడు సంత్ సంత్ మార్గములో ప్రవేశించే అధికారము లేదు. కాలగతి. కొందరు స్వార్థ పరులు, సంకుచితత్వముతో, సాంప్రదాయ పద్ధతిలో ఆలోచించి, వారు పదభ్రష్టు లగుటయేగాక తనను నమ్మినవారిని కూడా భ్రష్టులను చేయుచున్నారు. మూలము శాఖోపశాఖలైంది. ఒక్కొక్క శాఖకు చెందిన మార్గ నిర్దేశకులు (గురువులు) తమ శాఖయే, అన్ని శాఖలకన్న మిన్నయనే భావము ప్రచారము చేయుచు న్నారు. పామరులను భ్రాంతిలో పడవేయుచున్నారు.

ప్రత్యేక వ్యక్తి, జిజ్ఞాసువుల, ప్రవృత్తిని బట్టి అనగా వేదాంతకులకు, వేదాంత రూపములో, జ్ఞానికి జ్ఞానరూపములో, యోగికి యోగం ద్వార, కాలానుగుణ్యముగా జ్ఞానమొసగి చివరకు సంత్‌మూర్తులు, లేదా రాధాస్వామి మార్గము గురించి తెలుపువారే నిజమైన సద్గురువులు. అట్టివారు అరుదు. అట్టివా రు తమదే గొప్పది యని చెప్పరు. నిజం చెప్తారు. సత్ జ్ఞానము ఎచట లభించినను, శిరోధార్యమని చెపుతారు.

తెలంగాణ తెలుగు ప్రజల అదృష్టము. సరియైన కాలములో సత్ పురుషుని జననం జరిగినది.

అది 1804 సం॥ము అనంత చతుర్దశి. పగలు 10 గంటలు. ఒక సత్ పురుషుడు అవతరించెను. అతని సాంగత్యము లభించుట ముముక్షువులు చేసుకున్న పుణ్యము. అతడే "భాయిజీ"గా ప్రసిద్ధిచెందిన, యోగపుంగవుడు

శ్రీ నందూభాయిజీ మహరాజ్ వారి సాధారణ జీవితము సంత్ మార్గమువైపు ఆకర్షింపబడినది. మహర్షి శివవ్రత్‌లాల్ మహరాజ్‌వద్ద శిక్షణపొంది సిద్ధిపొందిరి. మహరాజ్ దర్శనార్థము వేదాంతులు, యోగులు, జ్ఞానులు సాధకులు అందరు విచ్చేయుచుండిరి. మహరాజ్ సంభాషణ ద్వారా సంతృప్తి జెందుతుండిరి, సమాధానపడుచుండిరి.

ధన్యులు శ్రీ నందూభాయిజీ మహారాజ్‌గారు తెలుగు ప్రజలను కదలేర్చుటకు విచ్చేసి, పూర్ణపురుషులైన దాతాదయాళ్ మహర్షి శరణుజేరి, సంత్‌మార్గమును ప్రకాశింపజేసిరి.

'దయాళానంద్'

ఆలియాస్

(పెండ్యాల ఆనందరావు, సికింద్రాబాద్)

—o—

# సందేశము

ఎప్పుడైతే మానవత్వము బంధవిముక్తి కలిగి, శాంతి ప్రసాదించుమని వేడుకొనునో అపుడు ఆ పరాత్పరుని ఆజ్ఞచే దివిలోని పవిత్రాత్మలు మానవ రూపములో భువికి దిగి వచ్చును.

బాధలను దాస్యమును తొలగింపజేయ అవతరించిన ఆ ఆత్మను ఆ పరా త్పరుని సంపూర్ణ ఆశీర్వాదముండును.

పరమసంత్ హుజూర్ నందూభాయిజీగారి ఆత్మ తన స్వామిని సేవించుటకు మానవ రూపములో వచ్చిన పవిత్రాత్మ. అతని వినయము స్వార్థ రహిత అంకిత భావన, త్యాగము మరియు కార్యదీక్షతో తన గురువైన పూరణ్ ధని, హుజూర్ మహర్షి శివవ్రత్‌లాల్ మహారాజు గారిని సేవించిన విధానము వర్ణించతరము కానిది, వివరించరానిది.

వారు స్వామి కార్యమునకు తన జీవితము గడిపిరి. అటువంటి పవిత్రాత్మ వేయి సంవత్సరములనుగాని అవతరించదు. అజ్ఞానము దుఃఖమును తొలగించి బంధ విముక్తి గావించదు. సేవా – త్యాగములకు వీరి జీవితము ప్రతిబింబము. చదువరులు వాస్తవరూపము తెలుసుకొని జీవిత గమ్యము చేరగలరని నా దృఢ విశ్వాసము.

పుస్తక రూపములో రూపొందించిన విధానము మెచ్చదగినది.

సహకరించిన వారందరికి ఆ దాత దయాళుని ఆశీర్వాదములు.

నిజామాబాద్,
2-02-1992.

'శివ్'
(దయాళ్ శివమంగళ్ సింగ్)

# మున్నుడి

హుజూర్ నందూభాయిజీ మహారాజు నిజామాబాదుగారి ఆధ్యాత్మిక సత్సంగములు వారి జ్ఞాపకార్థమునకై తెలుగులో పుస్తకరూపముగా ముద్రించుదు రని తెలిపిన తదుపరి చాలా సంతోషము పొందితిని. శ్రీవారు ప్రతి సంవత్సరము నకు రెండు పర్యాయములు సికింద్రాబాదుకు వేంచేసి, రాధాస్వామి సత్సంగ్ సభ్యుల నుద్దేశించి సత్సంగములు జరుపుచుండిరి. ప్రతిసంవత్సరము ఫిబ్రవరి మాసములో శ్రీవారు మరియు శ్రీ హుజూర్ పండిత్ ఫకీర్‌చంద్ మహారాజుగారు హన్మకొండలో బసంత్‌పంచమి సత్సంగములు జరిపిన తదుపరి శ్రీ హుజూర్ ఆనందరావు మహారాజుతో కలిసి సికింద్రాబాద్‌కు వేంచేసి అవులమంద సమీప మున శ్రీ లక్ష్మీనారాయణస్వామి దేవాలయములో సత్సంగములు జరుపుచుండిరి. శ్రీ హుజూర్ నందూభాయిజీ మహారాజుగారు అసాధారణమైన వ్యక్తిత్వంతో జీవించుచుండిరి. ఆధాత్మిక పథములో సత్సంగీయులకు వారు ఆదర్శపురుషులు. వారు అమోఘమైన సాధన సంపత్తి కలవారు మరియు గ్రామీణ భాషలో సత్సంగములు జరిపేవారు.

నాకు జీవితములో మరపురాని సంఘటన జరిగినది. అది ఏమనగా ఒక రోజు శ్రీ హుజూర్ పండిత్ ఫకీర్‌చంద్ మహారాజుగారు, శ్రీ నందూభాయిజీ మహారాజుకు పాదాభివందనము చేసినారు. అప్పుడు శ్రీ నందూభాయిజీమహరాజు యిది ఏమిటి గురువర్యా తమరు నాకు పాదాభివందనము చేయుట ఏమికారణమని అడిగినారు. అప్పుడు శ్రీ హుజూర్ పండిత ఫకీర్‌చంద్ మహరాజుగారు మీరు నాకు సద్గురువర్యులు యని జవాబు నొసంగినారు. దీనినిబట్టి మహాపురుషులకు శ్రీ నందూభాయిజీ మహరాజుపై గల భక్తి, ప్రేమ, విశ్వాసము, చూపబడిన గౌరవాభిమానములు అని తెలుసుకొనవచ్చును.

శ్రీ నందూభాయిజీ మహారాజుగారు నిరాడంబరుడు మరియు శ్రీవారికిగల గురుభక్తి అమోఘము.

సత్సంగ సభ్యులనుంచి వారికి శ్రీ నందూభాయిజీ మహారాజుతో గల ఆధ్యాత్మిక అనుభవములను సేకరించి ఒక పుస్తకరూపము ద్వారా సత్సంగ సభ్యులకు మరియు ఇతర ప్రజలకు తెలుగుభాషలో ముద్రించడము అమోఘమైన అంశం. అట్టి మహాపురుషులందరికి నా ప్రేమ పూర్వకంగా ధన్యవాదములు తెలుపుచున్నాను.

బూరుగు సూర్యప్రకాశరావు

8 ఫిబ్రవరి 1992 — ప్రెసిడెంటు

సికింద్రాబాదు. — మానవతా సమాజము, సికింద్రాబాదు.

# మీ సేవలో

ఈశ్వరుడు అనాది మరియు అంతు దొరకనివాడు. వాని శక్తి సదా మహాపురుషుల జననము ద్వారా ప్రభావితమగును. బ్రహ్మాండములో భూమి ఒక చిన్న అంశము. సమస్త బ్రహ్మాండములో భూమి ఒక చిన్న అంశము. సమస్త బ్రహ్మాండము ఈశ్వరుని శక్తియొక్క ఒక బిందువు మాత్రమే! కావున ఈశ్వరశక్తి అనంతము. పైగంబరులు, ఋషులు, మునులు సంత్ మహా పురుషుల ద్వారా ఏ జ్ఞానము లభించినదో అది ఒక బిందువు మాత్రమే! ఎందుకనగా ఈశ్వరుడు అనంతుడు. వాని అంతము తెలుసుకున్నవారు, తెలిసినవారు నేటికి ఎవ్వరులేరు. ఈశ్వర జ్ఞానము కూడ అనంతమే! ఈశ్వరుని పట్ల సంపూర్ణ జ్ఞానము కలదని వాదించువారు ఆచరణలేని అనుభవ శూన్యులు. ఈశ్వరజ్ఞానము అనేకత్వమునుండి ఏకత్వముపై ఆధారపడి యున్నది. "నిన్ను నీవు తెలుసుకున్ననాడే నిజమైన జ్ఞానము బోధపడును. ఇది అన్నిమతాలవారు బోధించిన నిజసారము. నిజజ్ఞానము, లేదా నిన్ను నీవు తెలుసుకోవాలన్న సాధన అవసరము, సాధన సాత్వికభావనలపై, సాత్విక భావన, సాత్విక ఆహారముపై ఆధారపడుచున్నది. సాధారణ జీవితము మానవుని వ్యక్తిత్వ వికాసమునకు ఆధ్యాత్మిక పెంపుకు దోహదపరచు ప్రక్రియలు ఆడంబర జీవితము, ఆధ్యాత్మిక జీవన సాధనకు కడుదూరము.

అట్లు సాధారణ జీవితము గడిపి, సాధనను బలపరచినవారిలో సంత్ పురుషులు పండిత్ ఫకీర్‌చంద్ మహరాజ్ ఉత్తరభారతములో, శ్రీ నంమాభాయి గారు దక్షిణ ప్రాంతములో ప్రసిద్ధులు.

భాయిజీ మహారాజు జీవితము ప్రతి సత్సంగీయునకు ఆదరణీయము, ఆచరణయోగ్యము సాధనకు ఆధార భూతము.

శ్రీవారి జీవిత సంఘటనలు అపూర్వమైనవి సాధారణ జనుల దృష్టిలో మహిమతో కూడుకొని యున్నవి. అట్టి సంఘటనలు తెలుగులో అనువదించమని సత్సంగీయుల ప్రార్థనను పురస్కరించుకొని "పరమసంత్ యోగ్" అనెడి

ఉర్దూ పుస్తకము నుండి శ్రీవారి జీవిత సంఘటనలు అనువదించబడినవి. దానికి తోడుగా శ్రీ కమల్‌సింగ్ హన్మకొండగారు చాలాకాలము వారి సేవలో నుండిరి. అట్టి వారు సంగ్రహపరిచిన వ్రాత ప్రతులను కూడా పరిగణలోనికి తీసుకొన బడినవి. అట్టివారికి ధన్యవాదములు.

రాధాస్వామి మార్గము పరులది. హిందూ సంస్కృతికి దూరము అనే అపప్రథను దూరము చేయుటకు, తెలుగువారికి నిజజ్ఞాన స్వరూపము తెలుసు కొనుటలో సహాయపడుటకు హిందీలో నున్న ఈ అపార సాహిత్య సాగరమును బిందువు మాత్రముగా అనువదించి అందించాలనేదే హుజూర్ దయాళానంద్, సికింద్రాబాద్ గారి చిరకాలవాంఛ. వారి సంకల్పము నెరవేరుటకు వారి ఆధ్యాత్మిక వారసులు శ్రీ శివమంగళసింహ గారి యథోచితముగా సహాయపడుతూ, ప్రోత్సహించుచున్నారు. అట్టి ప్రయత్నములో సోదర సత్సంగీయుల సహాయ సహకారములు కోరుతూ-

15-01-92,
జగిత్యాల.

మీ సేవలో
వాసాల మల్లయ్య

# నందూభాయిజీ మహరాజ్ జీవితచరిత్ర

## శబ్దము

అవతరించెను గురువు జగమున గురుని జ్ఞానము తెలుసుకో
వదలుకో పాఖండ బుద్ధి గురుమార్గ మహిమా ! తెలుసుకో....
ఆలసించకు మంచి తరుణము మించినను మరి దొరకదు
గురుని సన్నిధి జేరి జీవన్ముక్తి పదమును పొందుమూ !

## వంశానుక్రమణిక

వీరు ప్రఖ్యాతి చెందిన క్షత్రియ కులస్థులు. బసీ వంశము వీరి పూర్వీకులది. జన్మస్థలము కడా మాణిక్ పూర్. అది అలహాబాదుకు దగ్గర కలదు. దాత దయాళ్ గారి అమ్మమ్మ గారిల్లు ఈ గ్రామ సమీపమున కలదు.

మహరాజు గారి ముత్తాతగారు ఠాకూర్ దుర్గా సింగ్. వీరిది జమీందారు కుటుంబము. కుటుంబ పరిస్థితులు అనుకూలించనందున వీరు హైద్రాబాదు దక్కన్‌కు వలస వెళ్ళిరి. బొల్లారం సైనిక దళంలో జేరి హవల్దారు పదవి జేబట్టిరి. వీరికి ఇచ్చట ఇద్దరు పుత్రులు జన్మించిరి. వీరిలో మొదటి వాడు ఠాకూరు కిషన్ సింగ్, రెండవ వాడు ఠాకూరు రాంచంద్ సింగ్. యువకులైన ఠాకూరు కిషన్ సింగ్ వివాహము గోలకొండ లోని సైనికాధికారి కుమార్తెతో జరిగెను. వారిది చౌహను వంశము. తమ్ముడు పశు వైద్యాధికారి కూతురును పెండ్లి యాడెను. ఠాకూర్ కిషన్ సింగ్ సైన్యములోని ప్రత్యేక దళములో సైనికోద్యోగిగా జేరి, రాంసింగ్ పురాలో నివాస మేర్పరచుకొనెను. ఠాకూరు కిషన్ సింగ్ గారే నందు భాయిజీ తాత గారు. ఠాకూరు కిషన్ సింగ్ గారికి కుమారులు, ఠాకూరు కళ్యాణ సింగ్, శ్రీవారి పితృదేవులు కళ్యాణ సింగ్

వివాహము గొలకొండలోని ఠాకూరు గణేశ్ సింగ్ హవల్దారు పుత్రికతో జరిగెను. తండ్రిగారైన కళ్యాణ్ సింగ్ హైద్రాబాదు నైజాం సర్కారులో సైనికునిగా ఉద్యోగము చేసిరి. వీరికి ముగ్గురు కుమారులు (1) లాత్ ముకుంద్ సింగ్ (2) దుర్గా సింగ్ (3) నందూసింగ్ మరియు ముగ్గురు కుమార్తెలు (1) మములాబాయి (2) లలితాబాయి (3) కుందన్ బాయి. మములా బాయి వివాహము ఠాకూరు దయా రాంసింగ్ యెల్లందుతో లలితాబాయి వివాహము చంద్ర భానుసింగ్‌తో, కుందన్‌బాయి వివాహము, ఠాకూరు లక్ష్మణ్ సింగ్ హన్మకొండ గారితో జరిగెను. శ్రీవారి అన్న దుర్గా సింగ్, తాత కిషన్ సింగ్, తండ్రి కళ్యాణ్‌సింగ్ ఈ ముగ్గురు శివ భక్తులు, శివారాధన చేయుచు వ్రత నియమము పాటించేవారు.

## జననము

మహారాజుగారు క్రీ॥శ॥ 1895 అనంత చతుర్దశి నాడు మధ్యాహ్నము 12 గంటలకు తన తాతగారి గ్రామము రాంసింగ్ పూర్‌లో జన్మించిరి. వీరికి పూజ్య మాతాపితరులు అనంత్‌సింగ్ యని నామకరణము చేసిరి. మరియు ప్రేమతో అనంతూ! అనంతూ! యని పిలుచుచుండిరి. కాలక్రమమున అది నందూగా మారి పోయెను.

బాల్యము నుండియే వీరు సాధు స్వభావులు సూక్ష్మగ్రాహులు. ధైర్య గుణ సంపన్నులు తండ్రిగారు వీరి ధైర్యము చూచి సైన్యములో చేర్పించవలెనని చూచు చుండిరి. కాని వీరికి సాధుజనుల సంపర్కమబ్బుటచే, సిపాయి వృత్తిపై మొగ్గు చూపలేదు.

## విద్య

ఆ కాలములో ఉర్దూ, ఫారసీ భాషలో విద్యాభ్యాసము జరుగుచుండెను. క్రీ॥శ॥ 1912 సం॥లో బార్ మహాల్ గవర్నమెంటు స్కూలులో మిడిల్ పూర్తి చేసిరి.

తల్లి మరియు పెద్దన్నయ్య గారి మరణాంతరము తన నివాసము పెద్ద బావగారిల్లైన అక్కడా బజారుకు మార్చిరి. అచటి సిటి హైస్కూల్‌లో 4వ మరియు 5వ ఫారము వరకు చదివిరి.

# వివాహము

క్రీ॥శ॥ 1913లో మహరాజు గారి మొదటి వివాహము ఠాకూరు మదన్ సింగ్ గారి కుమార్తె సనాబాయితో అక్బరియా బజారులో జరిగెను. ఒక సంవత్సరము తర్వాత మహరాజుగారి ధర్మపత్ని దివంగతురాలయ్యెను. ఈ సమయములో మహరాజుగారు మెట్రిక్ చదువుచుండిరి. మహరాజుగారి తండ్రి అవసాన దశలో, మహరాజు నుద్దేశించి, "నిన్ను ఆ పరమశివుని పరము చేస్తాను. ఆ పరమ శివుడు నా ఇష్టదైవము. అతడు నిన్ను అదుకొనును. నీవుకూడా ఆ పరమ శివుని ఆరాధించు. నీకు మేలు కలుగును అన్నాడు."

తండ్రి గారి మరణానంతరము మహరాజుగారు అతికష్టము మీద చదవ సాగించిరి. కాని మెట్రిక్ పరీక్షలో తప్పి పోయినందున మనస్సు చాలా కలత చెందెను. చాలా దుఃఖించిరి. వైరాగ్యము జనించెను.

ఒకనాటి రాత్రి ఆత్మహత్య చేయు నిమిత్తము ఇంటిలోని తలుపులు కిటికీలు అన్ని మూసి, తలవారు (పెద్ద కత్తి) తీసుకొని శివ భగవానుని ముందు తన శిరస్సు అర్పించుటకు సిద్ధపడెను. అప్పుడు హుజూరు సాలిగ్రాం మహరాజు ప్రత్యక్షమై, చేతిలోని తలవారు లాక్కొని తన అమృత హస్తము శిరముపై నుంచి ఈ విధముగా అనిరి. "నీతో ఎంతో పని తీసుకోవలసి యున్నది. నీవు "శివజీ" తో లబ్ధి పొందగలవు." అని పలికి అంతర్ధానమయ్యెను. ఆసంఘటనచే ప్రభావితుడైన మహరాజుగారి హృదయములో "శివ్‌జీ"ని చూడవలెనని తపన మొదలయ్యెను. జన్మజన్మల అణగియున్న సంస్కారము మేల్కొనెను. శివుని దర్శించవలెననెడి కాంక్ష దొలచివేయుచుండెను. అదియే ధ్యాస అధిక్రమముగా బలపడెను. క్రీ॥శ॥ 1916 లో పంజాబు మెట్రిక్ ఉత్తీర్ణులైరి. అయినను వ్యవహరముపై మనస్సు పోలేదు. రాత్రింబవళ్ళు శివ ధ్యానంలో నిమగ్నమై యుండిరి. రోజు రోజుకు ధ్యాన నిష్ఠ పెరిగి పెరిగి ఎటు చూచినా శివుని రూపమే కన్పించుట మొదలాయెను. ఆదర్శనాభిలాషలో కాశి మధుర, హరిద్వార క్షేత్రములు దర్శించిరి. ఎప్పుడైతే ఆధ్యాత్మిక చింతన బలపడునో, హద్దులు దాటునో, అప్పుడు డిమాండ్ అండ్ సప్లయి సిద్ధాంతము ననుసరించి ప్రకృతి సాధన కూలపరచును. ఆ పర్యటనలో "మహర్షి" వ్రాసిన కొన్ని పుస్తకములు చేతికందెను. వాటిని శ్రద్ధతో చదివిరి మనస్సు కుదుటపడెను శాంతిలభించెను

కార్య సాఫల్యమగునని మనస్సు సాక్ష్యమిచ్చెను అద్దివి క్రమముగా బలపడెను. తన ఆత్మహత్య ప్రయత్నములో హుజూరు సాలిగ్రాం మహరాజు ప్రత్యక్షమై ఏ "శివజీ" పేరును ప్రస్తావించిరో ఆ శివ్‌జీ శివ ప్రతలాల్ మహరాజేనని గట్టి నమ్మకము కుదిరెను. భావము బలపడెను.

## దాతా దయాళుని దర్శన భాగ్యము

మహర్షి దాతా దయాళుతో ఉత్తర ప్రత్యుత్తరములు సాగించిరి. అంతట దాతా "సంత్‌సందేశము" చదువుమని లేఖ ద్వార ఆజ్ఞాపించిరి. మహరాజుగారిని దర్శించవలెననెడి తపన రోజు రోజుకు వృద్ధికాసాగెను. 1917 లో భాయిజీ హైద్రాబాదు నుండి లాహోరుకు పయనమైరి. నాల్గు రోజుల ప్రయాణము తర్వాత అనార్కలి ప్రాంతమునకు వచ్చి చేరిరి. చంగడ్ గలీ లో ఆరాతీసిరి కానీ శ్రీవారి జాడ దొరకలేదు. రాత్రి అనార్కలిలోని ఒక హోటల్‌లో బస చేసిరి రెండు రోజులు పట్టణమంతా గాలించిరి. వీధి వీధి తిరిగిరి. మహర్షి నివాసము దొరకదాయెను. జాడ తెలియదాయెను అలసట జెందిరి. ఉదాసీనులై నిరాశ జెందిరి రాత్రి పరుండే ముందు "ఓ సర్వాత్మా, సర్వాంతర్యామీ, నీవే స్వయముగా నీ జాడ (ఉనికి)ని తెలియజేయుము చాలా అలసితిని" అని ప్రార్థించి నిద్రపోయెను. అనేరాత్రి తెల్లవారు జామున నాల్గు గంటలకు ఒక దృశ్యము గోచరించెను. ఆ దృశ్యములో మహర్షి అగుపించి "నందూ మేలుకో నాతోరా! నీకు నా నివాసము తెలుస్తుంది" అని నడువసాగెను. మహర్షి ముందు ముందు నడువగా, భాయిజీ వెనుకగా, అడుగులో అడుగు వేస్తూ నడవసాగెను. మహర్షి అనార్కలిలోని, అక్బరుగలీ నుండి చింగడ్ మహల్‌లో ఝుడ్డా లాండ్రి ప్రక్కన "సాధు సంత్ సందేశ్ అఫుర్ విజ్ఞాన్" అనే బోర్డు గల ఇంటి ముందు వచ్చి ఆగి, ఇదియే నా నివాసమని చెప్పి అదృశ్యుడాయెను. భాయిజీ మహరాజు కల చెదిరిపోయెను నిద్రలేచెను. కాలకృత్యాదులు ముగించు కొని స్నాన సంధ్య వార్చుకొని, నేరుగా చంగడ్ మహల్ చేరుకొని, సంత్ సందేశ్ కార్యాలయము ముందు ఆగి తలుపు తట్టిరి. తలుపు తట్టగానే లాలా కేసరి మతజీ వచ్చి, తలుపు తీసెను. అంతట భాయిజీ హుజూరు పూరంధని శివవ్రత్ లాల్ మహరాజుగారి దివ్యచరణములపై సాగిలపడిరి.

"ఎక్కడ బసజేసితివి" యని మహర్షి అడిగిరి. హోటల్‌లో యని భాయిజీ సమాధానమిచ్చిరి. "వెళ్ళి సామాను తీసుకొనిరా నాతోనే ఉందువు గాక" యని మహర్షి ఆదేశించిరి. భాయిజీ సామానుతీసుకొని వచ్చి మహర్షి వెంటనే సేవ చేయుచు ఉండసాగిరి.

## ఉద్యోగము

మహర్షి, పోస్టు మాస్టర్ జనరల్ కార్యాలయము. హైద్రాబాదులో ఉద్యోగమిప్పించి, లాహోరు నుండి పంపివేసిరి. ఒక సంవత్సరము ఉద్యోగము చేసి, విడిచిపెట్టి భాయిజీ మరల లాహోర్ వెళ్ళిపోయిరి ప్రింటింగ్ మరియు పంపిణి కార్యము చేపట్టిరి కీ॥శ॥ 1918 నుంచి మహరాజు సేవలోనే ఉండిరి. సంత్ సమాగ్ పత్రిక వీరి అధ్వర్యములో నడచుచుండెను. పర్యటనలో కూడి ఉండి సత్సంగములో శబ్దపఠన చేయుచు సహకరించేవారు.

## మహర్షి శిక్షణలు

మహర్షితో భానూన్‌గోయీ, జిల్లా మీర్జాపూర్‌కు వెళ్ళిరి "రాధాస్వామి ధామ్" నిర్మాణ కార్యక్రమము చేపట్టిరి. రాధాస్వామి ధామ్ నుండి హిందీలో "సంత్" ఉర్దూలో ''సంత్ సమాగమ్", "అవధూత్", ఉపనిషత్ రమతా రామ్ పత్రికలు ప్రచురించిరి. 1918, 1919 సం॥లలో లాహోరులో ఉన్నప్పుడు సత్సంగ సమావేశములో "కబీరు సాఖీ'' శబ్దములను పఠించేవారు. మహర్షి రాత్రి 10 గం॥ల నుంచి 6 గం॥ల వరకూ "కబీరు సాఖీ" పద్యరచన చేసేవారు. ఆ రోజులలో సత్సంగ సమయములో శబ్దములు పఠించుటకు ఏ పుస్తకము లేకుండెను. మహరాజు చెప్పిన శబ్దములను క్రోడీకరించి "శివ శబ్దసాగర్" "శబ్ద గుంజార్'' అనే పుస్తకములను అచ్చువేయించిరి. శబ్దములను రాగ, తాళ యుక్తముగా చదివే బాధ్యత భాయిజీ మహరాజుదే ! సత్సంగ సమావేశములో శబ్ద పఠనలో భాయిజీ మహరాజుకు సూరజ్ నారాయణసింగ్ సహకరించు చుండిరి. రాధాస్వామి ధామ్‌లో రోజుకు మూడు లేక నాల్గు సార్లు సత్సంగము జరుగుచుండెను. భోజన సదుపాయము భాయిజీగారే చూచు చుండిరి. రెండు పూటల భోజనము ప్రేమతో తినిపించెడివారు. ఉదయం 4 గం॥ల నుండి రాత్రి 10 గం॥ల వరకు వంటపని చూచెడి బాధ్యత వీరిదే ! రాత్రి

12 గం|| నుండి తెల్లవార్లు 4 గం||ల వరకు అభ్యాసము-సాధన చేయువారు. పగలు ఏ మాత్రం తీరిక దొరికెడిదికాదు. ధామములో నున్న కాలములో లక్నో, అలహాబాదు, లాహోర్ నుండి క్రమముగా పత్రికా ప్రచురణలు జరిగెడివి

## ఆధ్యాత్మిక శిక్షణలు

వీరి అధ్యాత్మిక శిక్షణ, ధామ్ నిర్వహణ ఏక కాలములో జరుగుచుండెను. సత్సంగ సమావేశములో నమ్రతతో కూర్చుండి, వినయముతో ప్రశ్నలు వేసి సమాధానములు పొందు చుండిరి. తర్వాత వాటిని "సంత్ సంయోగ"యను పుస్తకములో ప్రచురించెడి వారు. ఆధ్యాత్మిక క్షేత్రములో "సంత్ సంయోగ్" సాటిలేని పుస్తకము. ఈ కాలములోనే సంత మత మనగా నేమి? అనే ఉర్దూ గ్రంథము వ్రాయబడినది. "నందూ భాయి సాఖీ" అను పేరున నందూ భాయిపై వ్రాసిన శబ్దములు జోడికరించి పుస్తకరూపములో ప్రచురించిరి.

హైదారాబాదు పర్యటనలో మహర్షి దాత దయాళ్ గద్వాల సంస్థానములో నున్న తాతూరు బాలాజీ సింగ్ వకీలుగారి రెండవ కూమార్తె గజ్యాబాయితో రెండవ పెండ్లి కుదిరించెను. ఈ సుఖ సంసారములో వీరికి ఇద్దరు కుమార్తెలు కలిగిరి. మొదటి కూతురు ప్రేమ బాయి, రెండ కూతురు శుఘమ్నా బాయి. వీరలకు వివాహము జరిగి ఉత్తమ సంతానము కలిగి, సుఖముగా గృహస్థ జీవనము గడుపుచుండిరి.

## నిజామాబాదు (దక్షిణ) లో స్థిరపడుట

భాయిజీ మహరాజు, మహర్షిగారి ఆజ్ఞానుసారము 1926లో నిజాంబాదు [దక్షిణ]కు వలస వచ్చిరి. 25 సం||ల వరకు జంగలాత కంట్రాక్టరుగా పనిచేసిరి. ఈ వృత్తిలో వారికి సంతృప్తి కలుగలేదు. చెట్లను నరకుటతో దుఃఖించెడివాడు. వృత్తి రీత్యా దూరం దూరం ప్రయాణం చేయవలసి వచ్చెడిది. బయట ఎచటను భోజనము చేయువారు కాదు. ఇంటి వద్ద భోజనంచేసి వెళ్తే మళ్ళీ ఇంటికి వచ్చిన తర్వాతయే భోజనం కనీసం మంచి నీళ్ళైన ముట్టెడివాడు కాదు. ఇది దాత ఆజ్ఞ. దాత ఆజ్ఞానుసారము రెండి గిన్నెలు పెట్టిరి ఒకటి

...మి ప్రెస్ మిల్లు రెండవది పిండిగిర్ని. వ్యవహారము ఆటంకము లేకుండా జరిగిపోవుచుండెను కాని భగవంతునిలీల సుఖ దుఃఖాలు ఒకటి తర్వాత ఒకటి వచ్చుట ప్రకృతి సహజము. క్రీ॥శ॥ 1932 లో భాయిజీ మహరాజు గారి ధర్మపత్ని దివంగతురాలయ్యెను. శ్రీవారిలో వైరాగ్య భావము అంకురించెను. గాని సద్గురుని ఉదారపు ఆజ్ఞతో, భాయిజీ మహరాజుగారు మూడవ పెండ్లి ... సర్సింగ్ భాను సింగ్ రెండవ కుమార్తె అంబా బాయితో 1934 లో ...ని, జిల్లా కర్నూలులో జరిగెను అంబా బాయికి ఒక సుపుత్రుడు జన్మించెను. కుమారుడు ...రు శివ మంగళ సింగ్ నిజాంబాదులో న్యాయవృత్తి చేపట్టి స్థిర నివాస మేర్పరచుకొనిరి.

## దయాళ్ పత్రిక

శ్రీవారు 1940 నుండి దయాళ్ పత్రికకు ఎడిటర్‌గా నుండిరి. ఆ పత్రికలో దాత యొక్క బోధనలు, ఉపదేశములు, సత్సంగ ప్రవచనములు ప్రచురించు చుండిరి. అవి జిజ్ఞాసువులకు, అర్థులకు ఎంతోలాభము చేకూర్చు చుండెను.

భాయిజీ మహరాజు చరణ సన్నిధిలోనికి, హైదాబాదు, డిల్లీ, పంజాబు, నాగపూర్, ఇటారసీ, భూపాల్, ఆలీగడ్ నుండి సత్సంగీయులు వచ్చుచుండిరి వారు సందేహనివృత్తి జేసుకొని తమతమ జీవిత వ్యవహారములో నిమగ్నమ య్యెడివారు. వేల సంఖ్యలో సత్సంగీయులు మహరాజుగారి సత్సంగములో పాల్గొని, ఆచరించి తమ జీవితమును సుఖప్రదము చేసుకొని, పారమార్థిక లాభము పొంది రెండిరి

పరమ దయాళురు పండిట్‌జీ మహరాజు తన సత్సంగ ప్రవచనములో వీరి సత్యసంధత, సాధువర్తనము, ఆచరణాత్మక పవిత్ర జీవితముల దృష్టాంతములు ఇచ్చెడి వారు. ప్రతి సంవత్సరము బసంత పంచమి హన్మకొండలో ప్రేమతో కలుసుకొనెడి వారు. భాయిజీ మహరాజు కూడా ప్రతి సం॥ బైసాకి ... పూరు సత్సంగ సమావేశమునకు వెళ్ళుచుండిరి. కొద్ది రోజులు అస్వస్థత కారణమున వెళ్ళకున్నను, ఇంటివద్దనేయుండి దయాళ్ పత్రిక నడుపుచుండిరి. విచ్చేసిన సత్సంగీయులకు సమాధాన పరచుచుండిరి.

క్రీ॥శ॥ 1973 ఫిబ్రవరిలో హెర్నియా ఆపరేషన్ జరిగినది. 19 ఆగష్టు 1974లో తేలికపాటి గుండెనొప్పి వచ్చెను. అప్పటి నుండి ఆరోగ్యము సహకరించలేదు మాట్లాడుట మానివేసిరి హుజూరు శివ మంగళ సింగ్ సజ్జనుడు. తండ్రిగారికి చాలా సేవ చేసిరి. హైదాబాదు వెళ్ళి పెద్ద పెద్ద డాక్టర్లను సంప్రదించిరి. మంచి మంచి మందులు వాడిరి. అక్టోబరు 1974లో ఆరోగ్యము కొంత కుదుట పడెను. అటు ఇటు తిరుగుట ప్రారంభించిరి. కాని డిసెంబరు 1974లో మళ్ళీ ఆరోగ్యము క్షీణించెను. ఈ కాలములో ఏ సత్సంగియునకు కూడా సేవ భాగ్యము లభించలేదు. మాతాజీ మరియు శివ మంగళ్ సింగ్ జీ రాత్రింబవళ్ళు సేవలో యుండిరి.

ఫిబ్రవరి 1975 బసంత శుభ సందర్భమున మహరాజు గారు పరమ సంత్ పరమ దయాళుడైన పండిత్‌జీ దర్శనము చివరి సారి చేసుకొన గలిగిరి. ఇదియే ఈ ఉభయ సత్పురుషుల ఆఖరి సమావేశము.

## పరమ పదము

9వ ఏప్రిల్ 1975, బుధవారం రోజు మధ్యాహ్నము నుండి మహరాజు గారి ఆరోగ్యము పూర్తిగా క్షీణించుచు వచ్చెను. రాత్రి సుమారు 10-39 ని॥ ప్రాంతములో దేహము చాలించి పరమ పదము పొందిరి.

సురత్ హులయీ అతి కర్ మగ్ నాని ॥
జాయె సమాని, పురుష్ అనామి ॥

ఆ ప్రకాశవంతమైన రూపము ప్రసరించిన వెలుగులో లక్షలాది జనులు ఆధ్యాత్మిక లాభము పొందిరి అట్టి వెలుగు ప్రస్తుతము గుప్తమాయెను. కాని ఆత్మికశక్తి ధారలు ప్రసరించుచున్నవి వీరి శిక్షణ, రచనలలో, ఇప్పటికీ దేదీప్యమానముగా వెలుగొందు చున్నవి. మరియు లక్షలాది సంవత్సరములు వెలుగుచునే యుండును.

## భాయీజీ మహారాజు సూక్తులు

1. సాధన మరియు అభ్యాసము వలన మనోబలము పెరుగుతుంది. శ్రమించు ఫలితము కొరకు విచారించకు. కానున్నది కాకమానదు. నీ అసహాయ స్థితిలో భగవంతుడే ఆధారము. అతని సమ్మతమును సంతోషముతో సమ్మతించు.

2. సంతోషముతో కాలము గడుపు. ఆనందమయ జీవితము సాగించు. జీవిత లక్ష్యము ఆనందము. గమ్యం ఆనందము. ఆనందమే పరమానంద ప్రాప్తికి మూలము. ఆనందో బ్రహ్మ.

3. చిత్త శుద్ధితో అభ్యాసము చేయుము. తప్పకుండా విజయము సాధించ గలవు. కోరినది లభించగలదు. నిర్మల హృదయము కావాలి. భగవంతుడు నీ తప్పులను లెక్కించడు. నిర్మలప్రేమ, అచంచల విశ్వాసము లెక్కించును.

4. చెడు కర్మల తలంపు దరిజేరనీయకు. దుష్కర్మల ఫలితము అందులోనే నిక్షిప్తమైయున్నది. సత్యము శక్తి వంటిది, అది నీకు తోడై బలము చేకూర్చును. నాటిన విత్తనమే మొలకెత్తును.

5. బంధ, మోక్షములు ఒక భ్రమ. మనస్సు జడ, చైతన్యము యొక్క గ్రంధి. మనస్సు నిర్మలత్వము కొరకు సాధన కావాలి.

6. ఉపకార, అపకారము [మేలు, చేడు] వ్యక్తియొక్క నిజాయితీపై ఆధారపడి యున్నది. మంచి తలంపునకు మంచి, చెడుతలంపునకు చెడు కలుగుతుంది.

7. సాధన చేయుట వలన వ్యక్తి యొక్క మనస్సు బలపడును. దృఢ చిత్తము ఏ పనియైనను సాధింప జేయును. సాధన కుదురును, నిరాశ జెందవలసిన పనిలేదు. విశ్వాసము బలపరచుకో.

8. సాయం, సంధ్యలో భగవంతుని ప్రార్థించు, ఇది మాత్రం మరవకు క్రమము తప్పకుండా అభ్యాసము చేయుము.

9. ఎవరైన నన్ను చూడాలి యని, తెలుసుకోవాలని అనుకుంటే వారు నా పుస్తకములు చూడాలి, చదవాలి, అందులో నా రూపము దాగి యున్నది.

—•—

# పరమ దయాళ్ పరమసంత్ పండిత్ ఫకీరుచంద్ మహారాజ్ సందేశము

5-07-1975.

మానవతా మందిర్,

హుశ్యారు పూర్.

నేడు ఆనందరావుగారి లేఖ అందినది. శ్రీ ఆనందరావుగారు భాయిజీకి శ్రద్ధాంజలి ఘటించుచు, నన్నుకూడా అందు వాక్యములు వ్రాయమని వ్రాశారు. కాని ఏమి వ్రాయను భాయిజీ ఎవరు ? ఎక్కడి నుండి వచ్చాడు? ఎక్కడికి వెళ్ళాడు ? వారి గురించి ఏమి చెప్పను? నాగురించి నేనే నేనెవరినో చెప్పలేను. ఇది వ్యవహార జగత్తు. ప్రతి మానవుడు, లేదా సమాజము తానున్న వాతావరణము, సాంప్రదాయమును అనుకరిస్తాడు. గతించిన వారిని స్తుతించిన వారికి లాభము చేకూరునా ? స్తుతించిన వారికి ఏదేని లాభము కలుగునా ? ఇది మాయావేశం సాంప్రదాయము, వ్యవహారము మనస్సును సంతోషపెట్టుటకే ప్రకృతి క్రీడా ఫలితమే శరీరము, ఆ శరీరములో చైతన్యశక్తి ప్రవాహము. జీవరాశుల పుట్టుక. సుఖ-దుఃఖములు-ఆనందం-భేదం వ్యక్తి అనుభవించును. వీటి నుండి విముక్తి పొందుటకు సంత్ మత్ శిక్షలు అవసరము. నా మనస్సులో ఒకతపన ఉండెను. దానిని తృప్తి పరచుటకు నేను దాతా దయాళ్‌ను ఆశ్రయించితిని భాయిజీకూడా ఆశ్రయించిరి. మా పరస్పర సంభాషణలో అది ప్రస్ఫుటితమగుచుండెను. మొదటి ఈ విషయము నాకర్థము కాలేదు. కాని దాతా దయాళ్ నాకు గురువు పదవి నొసగి సత్సంగీయుల ద్వారా జ్ఞానోదయము కలుగ జేసిరి సముద్రములో అలలు వస్తుంటవి. మనఉనికిలో అదే విధముగా భావతరంగములు లేచి ప్రకాశము శబ్దము ప్రకటమై [పుష్పిరచన] శరీరమును ధారణ జేస్తుంది ఇది ఒక చక్రభ్రమణం, దీనిలో చిక్కుకొని రాకపోకలను తప్పించుకోలేరు.

జనన-మరణాలు ప్రకృతి క్రీడలు ఈ క్రీడను సాక్షిరూపముగా చూచు వాడు గ్రహించువాడు. జనన-మరణములను తప్పించుకోగలడు. అతనికి గురు జ్ఞానము అవసరము, మన సురత్ తన వాసనను బట్టి జన్మిస్తుంది. అది ఒకప్పుడు తండ్రి, కొడుకు, శిష్యుడు గురువుగా జన్మిస్తుంది. ఈ చక్రభ్రమణ మును ఎవరు తప్పించుకోలేదు.

జీవునికి తమ సత్సంగము ద్వారా నిజమైన జ్ఞానము కలిగించడమే గురువు బాధ్యత. నందూభాయిజీ నాగురించి అనేవారు. దాత దయాళుడు దీపము తయారుచేసి, నూనెపోసి వెలిగించుటకు సిద్ధపరచారు. కాని వెలిగించలేదు ఆ వెలిగించినది బాబా ఫకీరు మాత్రమే! ఇది వారి కల్పన. గురుసాంగత్యము నిజరూపమును తెలుసుకొనును, వారు నా గురుభాయి మాపరస్పర సంభాషణవల్ల మాకు శాంతి లభించును. వారి గురించి నేనేమని తెలుపుదును.

లోకాలనెందరో, ఎన్నియో విధాలుగా, అకాల్, నామిమ రాధాస్వామి యని వ్యక్తికరించారు. కాని తత్వ మొక్కటే!

రాధాస్వామి మార్గమునకు అందరు అర్హులుకారు. దీనిని సాధించుటకు, నిష్కామసేవ, ప్రేమ, భక్తి, పరోపకారము అత్యవసరము. ఈ సద్గుణము లన్నియు నందూభాయిజీలో చూడవచ్చును. వారిది ఆదర్శ జీవనము, ఆచరించి తరించవచ్చును.

# మహిమాన్విత జీవిత సంఘటనలు

మహరాజు [భాయిజీ]గారొకసారి కలప తెచ్చు నిమిత్తము గంగానది ని దాటి అవతలివైపుకు వెళ్ళిరి. కలప పోగుచేయుసరికి సాయంత్రమాయెను. నదిని దాటించు పడవలు లేకుండెను. కలప అచటనే ఉంచి రాలేము దొంగల భయము తెల్లవారు సరికి కలప ఉండునో, దొంగల పాలగునో తెలియదు. చలి కాలము అరణ్యప్రాంతము. గంగానదితీరము ఇక చలికి ఏమికొదువ. శ్రీవారి పైన ఒక ఉత్తరీయము మాత్రమే ఉండెను. అయినను ఆ రాత్రికి అక్కడనే యుండుటకు నిశ్చయించుకొనిరి. ఎంత కఠినమైనను కర్తవ్య నిర్వహణ మహాత్ముల సహజలక్షణము. ఒక రాతిపై ఉత్తరీయము కప్పుకొని నిద్రకు పక్రమించిరి. అర్థరాత్రి చలికి మెలుకువ వచ్చెను. చలి నుండి రక్షించుకొనుటకు ఉపాయమేది తోచలేదు. తుదకు తాను నేర్చుకున్న "సూర్య భేది జ్ఞానము" యను మంత్రము జపించ నారంభించెను. ఆ మంత్ర ప్రభావముచే చలి దూరమై శరీరము వెచ్చబడసాగెను. తెల్లవారు వరకు వారల్లే మంత్రము జపించిరి, సూర్యోదయ మయేసరికి చెమటలు పోసెను. ఈ విధముగా సమయ స్ఫూర్తితో తాను నేర్చిన విద్యతో లాభము పొందిరి.

మహర్షి శిక్షణలు విలక్షణమైనవి సామాన్యులకు అర్థముకానివి. భాయిజీని ఊరి బయటకు వెళ్దాము రమ్మనిరి. వెంబడి కొంత గోధుమపిండి మరియు ఉప్పు తీసుకొని రమ్మనిరి. భాయిజీకి మొదట అర్థము కాలేదు. అచట మూడు రోజులుండిరి గోధుమ పిండిని ముద్దలుగా చేసి, మామిడి ఆకులలో చుట్టి, పుల్లలతో అగ్నిరాజేసి, వెచ్చవేసుకొని, ఉప్పు నంజుకొని తినసాగిరి. ఉన్న మూడు రోజులు వారికిదియే ఆహారము.

ధామ్‌లో వచ్చిన సత్సంగీయులకు భోజన వసతి కల్పించుట భాయిజీ బాధ్యత. ఎప్పుడు ఏదో ఒక పనిభారము భోజనమునకు సమయము చిక్క కుండెను. ఆలస్యమైన వంట మిగులక పోయెడిది. ఎన్నియో రాత్రులు ఉప

ఉంచుచుండెడివారు. వరి ప్యాలాలు, పుట్నాలు, బెల్లంతో కాలం వెళ్ళ బుచ్చువారు గాని ఏనాడూ మహర్షితో ఫిర్యాదు నియలేదు.

## విష ప్రయోగము

సద్గురులను, పవిత్రులను హానిచేయువారు, ద్వేషించేవారు ఎక్కడైనా ఉందురు, వీరికి మూడు సార్లు [ధామ్‌లో] విషప్రయోగము జరిగెను. మహర్షి హుక్కాలోని నీరుతాగుటకు ఇచ్చెను. వారట్లే హుక్కాలోని నీరు తాగిరి. వాంతులు వచ్చెను విషప్రభావము క్రమక్రమముగా తగ్గెను. అట్లు ధామ్‌లో రెండు సార్లు విష ప్రయోగము జరిగినను బ్రతికి బయట పడిరి. అటు పిమ్మట మహర్షి సాధారణ జనులతో భోజనము చేయకుండా, తాను భోజనము చేసిన తర్వాత మిగిల్చిన ప్రసాదముగా తీసుకొమ్మనెను. అన్య భోజన పదార్థం మచ్చుకైనా ముట్ట కూడదని ఆదేశించెను.

## ఆత్మహత్యా ప్రయత్నము

సాయిజీ మహరాజు రెండు సార్లు ఆత్మహత్య చేసుకొని చనిపోవుటకు విఫలయత్నము చేసిరి. ఒకసారి గంగలో దుమికిరి. రెండవసారి చెఱువులో పడిరి దుమికినపుడెల్ల రాధాస్వామి నామ ముచ్చరించిరట. ఆ సద్గురు కటాక్షము. సదా ఒక అదృశ్య శక్తి రక్షించి ఒడ్డుకు చేర్చుచుండెడిది. మహర్షి ఇలాంటి దుస్సాహసము మరల చేయకుండా ఒప్పించి స్వాంతన పరచిరి.

## గురువాక్య పరిపాలన

గురు ఆదేశము భాయిజీకి శిరోధార్యము. ఒక రోజు దయాళ్ బాగ్‌లో సాహెబ్‌జీ మహరాజు సత్సంగమిచ్చు చుండిరి. "భాయిజీ! నేను ఒక పుస్తకము వ్రాసెను. రాత్రికి, రాత్రియే ముద్రించి తెల్లవారు, సత్సంగము జరుగునపుడు ఉచితముగా పంచాలి" యని మహర్షి పుస్తకము వ్రాయు ప్రారంభించి, రెండు గంటలలో పూర్తి చేసిరి. భాయిజీ మహరాజు రాత్రంతయు ప్రూఫ్ చూస్తూ ఆదే రాత్రి పుస్తకము అచ్చువేయించిరి. తెల్లవారెను, సాహెబ్‌జీ సత్సంగమునకు సత్సంగియులు వచ్చుచుండిరి. భాయిజీ ద్వారముకడ నిలుచుని వచ్చిన వారెల్లరకు ఉచితముగా పుస్తకములు పంచిరి. పుస్తకము శీర్షిక "దూద్ కా దూద్

పానీకా పానీ" అనగా "క్షీర - నీర న్యాయము. రాధాస్వామి మార్గముతో నిజా నిజాలు చిరా.

అందరు పుస్తకము చదువుటలో నిమగ్నులైరి. సత్సంగం ధ్యాస ఎవరికీ లేకుండెను. ఇది గ్రహించిన సాహెబ్‌జీ ఆ పుస్తకము పంచిన వ్యక్తిని తీసుక రమ్మని తన శిష్యులను పంపెను. భాయిజీని పట్టుకొనిరి. భాయిజీ ఏమాత్రము భయపడక, మిఠాయి, పూలు తెచ్చి సాహెబ్‌జీకి సమర్పించి పాదాభివందనము చేసి వినమ్రతతో నిలుచుండిరి. సాహెజీ, ఏమి చేస్తున్నావ్ ? అని అడిగిరి. మీరు ఏమి చేయనున్నారో, నేను అదే చేస్తున్నానని జవాబు యిచ్చిరి.

పరపక్ష శిబిరములో జేరి గురువాజ్ఞను నెరవేర్చిన వీరి సాహసమే సాహసము.

మహర్షి ప్రశాంతతకొరకు ఒకసారి హృషీకేశ్ వెళ్ళిరి. భాయిజీ మహారాజు వారితో కూడా వెళ్ళిరి. హృషీకేశ్ మైదాన ప్రాంతము అచ్చటచ్చట కొన్ని గుడిసెలుండెను. అభ్యాసమునకు అనువైన స్థలము. ఒకవైపు ప్రవహించు గంగానది, రెండవవైపు ఆకాశము నంటుచున్న హిమాలయ ఉత్తుంగ పర్వతాలు. హృషీకేశ్‌లో ఉన్నప్పుడు పడవపై నదినే దాటి పర్వతము వైపుకు వెళ్ళి సాయంత్రము ఆరు గంటలకు తిరిగి వచ్చెడివారు. సాయంత్రము ఆరు గంటలకు పర్వతముపై మానవమాత్రు లుండరు. దాటించు ఓడలు కూడా ఉండవు. ఒకనాటి సాయంత్రము భాయిజీ మహారాజు అత్యవసర కాలకృత్యములు తీర్చుకొను నిమిత్తము నదికి అవతలివైపు పర్వతప్రాంతమునకు వెళ్ళిరి. కాలకృత్యములు తీర్చుకొనిరి. చల్లని గాలికి అటునిటు తిరుగుచుండిరి. ఇంతలో రాత్రి అయ్యెను. ఓడలు వెళ్ళిపోయెను. తిరిగి వచ్చుటకు ఓడలు లేకపోయెను. చాలా ప్రొద్దుపోయెను. గంగానది తీరమున ఇసుకపై ఒంటరిగా నడచుచుండిరి. కొంత దూరము పోయిన తర్వాత ఒక సాధువు కూర్చుండి యుండుట గమనించెను. సమీపమునకు వెళ్ళెను. వీరిని చూచి సాధువు "పారిపో, పారిపో" యని గద్దించెను. "నీకు ఏలాంటి కష్టము కలిగించను. ఈ రాత్రికి ఇక్కడే గడుపుతాను అని భాయిజీ మహారాజు సాధువును వేడుకొనెను. పదేపదే ప్రార్థించెను. అప్పుడు సాధువు కూర్చుండుటకు అనుమతి ఇచ్చెను. భాయిజీ అచట కూర్చుండిరి రాత్రి 12 గంటలకు పర్వతము నుండి శంఖధ్వని వినిపించెను. భాయిజీని అచటనే కూర్చుండుమని చెప్పి, సాధువు

[illegible]ని వినవచ్చినవైపు వెళ్ళిపోయెను. భాయిజీకి అచ్చట ఒంటరిగా కూర్చుండ [illegible]రించక, సాధువు వెంబడి కనిపించకుండా వెళ్ళెను. అంతట సాధువు [illegible]లోని ఒక గుహలో ప్రవేశించెను. భాయిజీ కూడా గుహలో ప్రవేశించెను. ఆ గుహలో ఒక విశాలమైన గది యుండెను. అందులో దాదాపు 100 మంది సాధువులు కూర్చుండి యుండిరి. భాయిజీ బయటయుండి అచటి వ్యవహారములను చూచుచుండిరి. కొలది సేపటికి ఒక దిగంబర సాధువు అచటికి వచ్చెను. సాధువులందరు లేచి నిలబడిరి. దిగంబరసాధువు ఉన్నతాసనముపై కూర్చుండి నలువైపులు ఆఘ్రాణించెను. వాసనతో పసిగట్టి ఒక పరాయి పురుషుడున్నాడని పసిగట్టెను. సాధువులు అటునిటు వెతికి భాయిజీని కనిపెట్టి పట్టుకొని దిగంబర సాధువుముందు హాజరు పరిచిరి. అంతట భాయిజీ నిర్భయముగా తాను [illegible] శివవ్రతలాల్ శిష్యుడను, దారితప్పి వచ్చితిని అని మొత్తం వృత్తాంతం తెలిపెను. దిగంబర సాధువు విశ్వసించి సత్సంగములో కూర్చుండుటకు ఆజ్ఞనిచ్చెను. భాయిజీ కూర్చుండిరి. రెండు గంటలసేపు దిగంబర సాధువుచేత సత్సంగమివ్వబడెను. తదనంతరము తీర్థప్రసాదములు పంచబడెను. భాయిజీకి తీర్థము సారావలె, ప్రసాదము మాంసమువలె గోచరించెను. భాయిజీ పుచ్చుకొనుటకు వెనుకంజ వేయుచుండెను. దిగంబర సాధువు స్వీకరించుమని సైగ చేసెను. భాయిజీ తీర్థము స్వీకరించెను. అది తేనెవలె మధురముగా నుండెను. ప్రసాదము మిఠాయివలె చాలా మధురముగా నుంచెను. ఆ ప్రసాదము స్వీకరించినవెంటనే అందరికి నిద్రముంచుకవచ్చెను. అందరు నిద్రించిరి. భాయిజీ కూడా నిద్రించెను. కన్ను తెరవగానే గంగానది అవతలి ఒడ్డున ఇసుక తిన్నెపై పరుండియుండిరి. అంతట వారా గంగానదిని ఎట్లా దాటితినని ఆశ్చర్యపడిరి. కాలకృత్యములు తీర్చుకొని స్నానమాచరించి, హుజూర్ దాతా దయాళుని సన్నిధి జేరిరి. రాత్రి జరిగిన మొత్తం వృత్తాంతము వివరించిరి. దాత దయాళువు తలవూపి, ఆ దిగంబర సాధువు ప్రవచించిన మొత్తం సత్సంగము అక్షరము పొల్లుపోకుండ, తన సత్సంగ ప్రవచనములో వివరించిరి. భాయిజీ మహారాజు ఇది విని చాలా ఆశ్చర్యపడిరి. సాష్టాంగ దండప్రమాణ మాచరించిరి.

## రెండవ సంఘటన

ఒకనాటి సంఘటన. దాతాదయాళువు లాహోరులో నున్నప్పుడు, భాయిజీ ! నేను ఈ రోజు నీవు సంపాదించిన డబ్బుతో భోజనము చేస్తాను. కాని ఒక

నిబంధన. దొంగతనము చేయవద్దు, భిక్షమెత్తవద్దు యని అనిరి. ఆజ్ఞను శిరసావహించుటకు భాయిజీ బయలుదేరెను. రైల్వేస్టేషను చేరెను. రైళ్ళు రాక పోకలు భాయిజీ సాయంత్రము వరకు కూలిపనిచేసి కొంత డబ్బు సంపాదించెను. ఆ డబ్బుతో పూలు, మిఠాయి, గోధుమపిండి, పప్పుదినుసులు, కూరగాయలు తీసుకొని దాత దయాళుని వద్దకు చేరెను. మహర్షి సంతోషమునకు అవధులు లేకుండెను.

ఒకసారి మహర్షి స్నానము చేయుచుండగా భాయిజీకి కొంత పైకమిచ్చి, బజారునుండి ఒక వస్తువు కొనితెమ్మని చెప్పెను. భాయిజీ ఒక అడ్డపంచెతోనే యుండిరి. ధోవతి కట్టుకొనుటకు పోవగా, కాదుకాదు ఉన్నఫళంగానే వెళ్లమనిరి. ఆ వస్తువు తేవలెనన్న బజారులో ఒక మైలు దూరము వరకు పోవాలి. భాయీజీ అట్లే అర్ధనగ్నముగా అడ్డపంచెతో బజారుకు వెళ్లెను. దారిలో పరిచయస్థులు కనిపించిరి. కాని భాయిజీ ఎవరినీ లెక్కచేయకుండా తన ధ్యాసలోనే వెళ్ళుచుండిరి. చివరకు వస్తువు తెచ్చి మహర్షికి అందించిది. మహర్షి సంతోషించిరి- మరియు నావద్ద ఆజ్ఞాకారులు, కర్తవ్యపరాయణులకే అర్హత కలదని చెప్పిరి.

## మూడవ సంఘటన

ధామ్‌లో జరిగిన ఒకనాటి సంఘటన. మహర్షి బహిర్భూమికి వెళ్ళవలసి, యుండి భాయీజీతో భాయిజీ ! నేను బహిర్భూమికి వెళ్ళవలసియున్న దనెను. ఆనాడు పాకీవాడు రాకుండెను. బహిర్భూమి శుభ్రపరచలేదు. భాయీజీ తటపటాయింపుతో నుండిరి- ఇంతలో మరియొకసారి బహిర్భూమికి వెళ్ళవలసి యున్న దనెను. భాయీజీకి ఎటు పాలుపోలేదు. చివరకు బహిర్భూమి శుభ్రముగా లేదని పాకీవాడు రాలేదని సెలవిచ్చెను. మహర్షి మూడవసారి అదేమాట అనెను. అంతటభాయిజీ ఒక నిర్ణయమునకువచ్చి, లేచి బహిర్భూమి వద్దకు వెళ్ళి, శుభ్రపరచి, మహర్షికి తెలిపిరి. అంతట వారు కాలకృత్యములు తీర్చుకొని తేలికపడిరి. ఇది వారి గురుసేవా తత్పరతకు మచ్చుతునక-

## నాలుగవ సంఘటన

లాహోర్‌లో మహర్షిగారున్న ఇంటి చుట్టుప్రక్కల చెత్తచెదారము పడి యుండి శుభ్రముగా ఉండెడిదికాదు. ఒకనాటి మాటల సందర్భమున, "ఈ చుట్టు

[illegible] చెత్తచెదారము తీయుటలేదు. దుర్గంధము వ్యాపించుచున్నదని" భాయిజీతో అనిరి. భాయిజీ ఆ మాటలకు స్పందించి తెల్లవారినుండి ప్రతిరోజు [illegible] గంటల వేకువజామునకు లేచి, చుట్టుపక్కల సందులను ఊడ్చి, శుభ్రము చేయుట మొదలిడిరి. ఇరుగు పొరుగువారు చూచి, భాయిజీ మహరాజు పట్ల గౌరవము [illegible] పెంచుకొనిరి.

## ఐదవ సంఘటన

రాధాస్వామి ధామ్‌లో భవన నిర్మాణ పర్యవేక్షణ, పత్రికా నిర్వహణ, [illegible] ఏర్పాట్లు, సత్సంగ సమావేశములో శబ్దపఠన చేయుట, తోటలో [illegible] నీరుపోయుట మొదలగునవి భాయిజీ మహరాజు నిత్యము చేయు పనులు. [illegible] కొందరు మహర్షివద్ద ఫిర్యాదు జేసిరి. దొంగతనము ఆరోపించిరి. [illegible] రూపాయలు దొంగలెక్కలు వ్రాశాడని తెలిపిరి. అడిటు చేయించమని [illegible]. కాని మహర్షి నమ్మలేదు. వారికి భాయిజీపై పూర్తివిశ్వాసముండెను. కాని ఫిర్యాదుదారులు తమ పట్టు వీడలేదు. మొండిగా వాదించిరి. చివరకు మహర్షి, భాయిజీతో అతనిపై వచ్చిన ఫిర్యాదు వివరించి పైసపైసకు లెక్కవ్రాసి చూపించుమనెను. భాయిజీ నిష్కల్మశ హృదయుడు. ఏపాప మెరుగడు. పైసపైసకు లెక్కలువ్రాసి దాతాదయాళుని ముందుంచి, సంతకము చేయమని కోరిరి అంతట దాతాదయాళుడు నవ్వి, నీపై నాకు సంపూర్ణ విశ్వాసము. చూడవలసిన అవసరము లేదు యనెను. కాని భాయిజీ ఒప్పుకొనలేదు. మీరు సంతకము పెట్టనిచో ఈ పుస్తకములు కాల్చివేసెదనని మోతిలాల్‌ను కిరసనాయిలు తెమ్మని పురమాయించెను. ఈ సంఘటనతో ఫిర్యాదుదారులకు సంతృప్తి కలుగలేదు. కొంతకాలము గడచిన పిదప మరల అదే ఫిర్యాదు చేయుట ప్రారంభించిరి. దాదాపు రూ॥ 36,000–00 తప్పుడు లెక్కలు వ్రాసినట్లు, అట్టివి జమజేయుమని ఒత్తిడి తెచ్చిరి. ఇది యంతయు గమనించుచున్న భాయిజీ మహరాజు దాతా దయాళుని ఇబ్బంది పెట్టలేక, ఆ సొమ్ము తెచ్చేవరకు మీ దర్బారులో ఉండనని ప్రతిజ్ఞ చేసి వెళ్ళిపోయెను." ఆరోజులలో బ్యాంకులు ఉదయం 8 గం॥ల నుండి 11 గం॥ వరకు సాయంత్రము 5 గం॥ నుండి 7 గం॥ల వరకు పనిచేయుచుండెను. భాయిజీ అన్యమనస్కుడై దారివెంబడి నడచుచుండిరి. దాతా దయాళుని దయవల్ల భాయిజీని అందరు గుర్తించేవారు మరియు గౌరవించేవారు. ఒక పరిచిత వ్యాపారి భాయిజీకి దారిలో కనిపించి, రూ॥ 18 వేలు ఇచ్చి, రైల్వేస్టేషనులో సరుకు

విడిపించమని చెప్పి వెళ్ళిపోయెను, రొక్కము తీసుకొని స్టేషనుకు వెళ్ళితి. కార్యాలయము మూసివేసిరి. తెల్లవారి రమ్మని పంపించిరి. తిరిగి వచ్చుచుండగా అదే షావుకారు కొడుకు త్రోవలో కనిపించి, నేను ఈ బండికే కలకత్తా వెళ్లు చున్నాను. ఈ 12 వేలు తీసుకొని రేపు బ్యాంకులో జమచేయుమని చెప్పి డబ్బు ఇచ్చి వెడలిపోయెను. అప్పుడు భాయిజీ వద్ద మొత్తం 30 వేలు జమకూడెను. దాతా దయాళుడు మదిలో మెదిలెను. వెంటనే పూలు, పండ్లు తీసుకొని ధామ్‌లో ప్రవేశించితి. సత్‌సంగ్ జరుగుచుండెను. ఫిర్యాదు చేసినవారు కూడా అచటనే యుండిరి. మహర్షి దాతా దయాళునకు పూలు, పండ్లు సమర్పించి, నమస్కరించిరి. తదనంతరము రూ॥ 30 వేలు అందజేసి మౌనముగా కూర్చుండిరి. మహర్షి ఫిర్యాదుదారులను రూపాయలు లెక్కింపుడని ఆజ్ఞనొసగెను. వారు లెక్కింపగా సరిగా రూ॥ 30 వేలుండెను. ఆ రూపాయలు మహర్షి స్వాధీన పరచుకొనెను, సత్సంగము పూర్తి అయ్యెను. సత్సంగీయులందరు ప్రసాదము, ఆశీర్వాదము తీసుకొని వెడలిపోయిరి. భాయిజీ తన గురుదేవులతో, ఏకాంతములో మొత్తం విషయము వివరించెను. అది విని, ఆ మొత్తం డబ్బు ఆ షావుకారుకు అందజేయమని ఆజ్ఞాపించిరి. భాయిజీ అట్లే అందజేసిరి నింద దూరమాయెను. నిందితులు గుణపాఠము నేర్చుకొనిరి.

## ఆరవ సంఘటన

మహాత్ములకు ఆగ్రహము వచ్చినా, అనుగ్రహము వచ్చినా పరమార్థము కొరకే. అతను నమ్మినవారిని ఉద్దేశించుటకే. ఒకనాడు మహర్షి ధామ్‌నుండి భాయిజీ మహరాజును వెడలగొట్టెను. భాయిజీ ధామ్ నుండి వెడలి పట్టణము జేరెను. ఎటుతోచక ఒక దుకాణము సమీపమున గద్దెపై కూర్చుండి యుండెను. ఇంతలో ఒక టెలిగ్రాము వచ్చెను. ఆ దుకాణపు గుమాస్తా తీసుకొనెను. గుమాస్తాకు ఆంగ్లమురాదు. ఆ రోజులలో ఆంగ్లము తెలిసినవారు బహు అరుదు. ఆ గుమాస్తా భాయిజీని, పిలిచి, చదువుమని కోరగా చదివి వినిపించి హిందీలో అనువాదము చేసి విషయము వివరించిరి. ఆ టెలిగ్రామము ఒక మిలిటరీ ఆఫీసరుది. 100 తానుల బట్ట అవసరము. నమూనా (శాంపిల్) తీసుకొని రావలసినదిగా అందులో వ్రాసియుండెను. గుమాస్తా ఆ టెలిగ్రామును అట్లే ఉంచి, తన వ్యాపారపు పనిలో తాను నిమగ్నమాయెను. సాయంత్రము వరకు భాయిజీ ఎటు

[illegible] ఉపవాసముతోనే యుండిరి, భోజనము కూడా చేయకుండిరి. చీకటి పడగానే ఆ వ్యాపారి ఇల్లుజాడ తెలుసుకొని వెళ్ళి, ఆతనితో కలిసి టెలిగ్రాము చదివి వినిపించెను. ఆ వ్యాపారి నమూనా (శాంపిల్) ఇచ్చి గుమాస్తాను తోలుకొని మిలిటరీ అధికారి వద్దకు వెళ్ళి నమూన చూపించి, ధర కుదిరించి ఆర్డరు తీసుకొమ్మని భాయిజీకి చెప్పెను. తన ఇంటిలోనే భాయిజీకి స్నానము చేయించి, భోజనము పెట్టి మరీ పంపించెను. భాయిజీ మిలిటరీ ఆఫీసరునుండి 200 తానులకు ఆర్డరు తీసుకొని వచ్చెను. అడ్వాన్సు కూడా చెక్కు రూపములో తెచ్చిరి. వ్యాపారికి ఈ ఒప్పందంలో చాలా లాభము వచ్చెను. వ్యాపారి సంతసించి భాయిజీకి తన ఇంటిలోనే భోజన సదుపాయము మరియు వసతి ఏర్పాటు చేసెను. వ్యాపారములో తోడుగా ఉండమని కోరెరి. భాయిజీకి దినమంతా వ్యాపారము, రాత్రికి అభ్యాసము, ఉపాసనము. ఇది నిత్య నియమము. ఆ పరివారమునకు ఎనలేని గౌరవము పెరిగెను. వీరి ప్రవర్తన వారికి ఎంతయో నచ్చెను. వ్యాపారములో అభివృద్ధి, ఇంటిలో సుఖశాంతి కలిగెను. ఇట్లు ఒక సంవత్సరము గడిచెను. భాయిజీ సెలవు కోరను. వ్యాపారి పరివారము, గుమాస్తాలు వీరి యెడబాటుకు ఎంతయో దుఃఖించిరి. ఆ వ్యాపారి రూ. 1000 ఇచ్చెను. భాయిజీ స్వీకరించలేదు. వ్యాపారి ప్రాధేయపడెను. అతని ప్రార్థనను మన్నించి రూపాయలు తీసుకొని వారికే పంచిపెట్టెను.

భాయిజీ తిరిగి మహర్షి సన్నిధికి జేరి పాదాభివందనముజేసి మొత్తం విషయము విశదీకరించెను. మహర్షి చాలా సంతసించి, భాయిజీని గాఢముగా హృదయమున కత్తుకొనెను. మరియు ఆనంద బాష్పములు రాల్చెను,

## ఏడవ సంఘటన

రాధాస్వామి ధామము యొక్క నిర్మాణము జరుగుచుండెను. మీర్జాపూర్ కార్మికులు, ఇటుక, రాయి తీసుకువచ్చెడివారు. కలప రైల్వేద్వారా వచ్చి స్టేషన్‌లో ఉండెను. అది రూ॥ 5000 విలువ గలది. దానిని విడిపించి బండ్లద్వారా ధామ్‌కు చేర్పించే బాధ్యత భాయిజికి అప్పగించిరి. మరియు రూ. 5000 నగదు ముట్టజేసిరి. దాతా దయాళువు సత్సంగం తర్వాత రాత్రి 9 గంటలకు బండ్లను మాట్లాడుటకు ఒక బందిపోటు దొంగ పేరు చెప్పి పంపెను. అతను ఒక అడవిలో ఉండెడి వాడు, భాయిజీ రూపాయలు తీసుకొని అతనింటికి వెళ్లెను. ఆ సమయములో వాడు

కుస్తీ పట్టుచుండెను. తాను వచ్చిన పని మరియు దాతపేరు చెప్పగానే వాడు సాదరముగ గౌరవించి కూర్చుండ నియమించెను. వాడు రాత్రి 12 గంటల వరకు కుస్తీపట్టి, తైల మర్దనము చేసుకొని ఐండ్ల ఏర్పాటుకు బయలుదేరెను. 500 ఐండ్లు ఏర్పాటుచేయుట సాధారణ విషయముకాదు. దానికి కొంత సమయము పడుతుంది. ఈలోగా ముగ్గురు దొంగలు వచ్చి భాయిజీని చుట్టుముట్టిరి. వారి వద్ద నున్న సొమ్ము ఇవ్వమని అడిగిరి. భాయిజీ మొదట కొంత భయపడుచు నా వద్ద సొమ్ము లేదు, బనారసులో చెల్లించెదనని వట్టిచేతులతో వచ్చానని తెలిపెను కాని దొంగలు నమ్మలేదు. చంపుతామని బెదిరించిరి. అప్పుడు భాయిజీ దాతా దయాళుని ధ్యానించెను. చిరునగవుతో మహర్షి రూపము కనిపించెను. సాహసించి వారితో ఇట్లనెను. "నేను క్షత్రియుడను. పోరాటము మా వృత్తి, పైసలు కాదు పిస్తోలు తెచ్చాను. అందరిని చంపగలను." అని డబ్బు సంచిపై చేయి వేసెను. ఆ గంభీర శబ్దములు మంత్రములవలె పనిచేసెను. దొంగలుగజగజలాడిరి. క్షమించమనికోరిరి.

మరుసటి దినము సాయంత్రము వరకు మొత్తం కలప ధామ్‌లో జేర్చి, మహర్షికి పాదాభివందనము చేసెను. మొత్తం విషయము వివరించెను.

జాకో రాఖీ సాయియాః మార్ న సకే కోయీ
బాల్ న బాంకా కర్‌సకే, జో జగ్ బైరి హోయ్.

## ఎనిమిదవ సంఘటన

ధామ్‌లో ఒక నాటి సంఘటన. దాతా దయాళ్‌గారు. భాయిజీ, మరి కొందరు సత్సంగీయులు అడవిలో చాలా దూరము వరకు వెళ్ళిరి. "మీరు ఇక్కడే ఉండండి నేను ఇప్పుడే వస్తాను. నా కొరకు ఒక వేదికను ఏర్పాటు చేయండి ఒక మంచము, ఆసనము ఏర్పాటు చేయండి." అని చెప్పి వెళ్ళి పోయిరి. సత్సంగీయు లందరు ఆశ్చర్యపడి ఒకరి మొఖాలు ఒకరు చూచుకొనిరి, భాయిజీ మహరాజు ముందుకు వచ్చెను. ఏర్పాట్లు చేయుటకు సిద్ధపడెను. భాయిజీ సత్సంగీయుల సహకారముతో ఒక ఎత్తైన ప్రదేశమును ఎన్నుకొని, చుట్టు ప్రక్కల మట్టితీసి ఒక గద్దె తయారుచేసెను. వృక్ష శాఖలతో పందిరివేసిరి. కర్రలతో నాలుగువైపుల నారలతోకట్టి ఒక మంచము తయారుచేసిరి. సత్సంగీయులు, భాయిజీ సమయస్ఫూర్తికి సంతోషించిరి. మహర్షి వచ్చి గద్దెపై అమర్చిన కర్రమంచముపై కూర్చుండి హుక్కా త్రాగి సత్సంగము చేసిరి.

## తొమ్మిదవ సంఘటన

ధామ్ లోని సత్సంగీయులకు భోజన ఏర్పాట్లు భాయిజీ మహరాజు చూచుచుండువారు వంటసామాను నెత్తిన మోసుకొని తెచ్చేవారు. టాంగాగాని రిక్షాగాని ఉపయోగించకూడదు. ఇది మహర్షి ఆజ్ఞ, ఒకనాటి సంగతి వంటశాలలో సరుకులు నిండుకొనెను. ఉద్దెర తేకూడదని మహరాజు నియమము. చేతిలో పైసా లేకుండెను. భాయిజీ దుకాణం వద్దకువెళ్ళి, ఉద్దెర సరకులు ఇవ్వమని కోరెను. కొట్టువాడు సరకులు ఇవ్వక పోగా, ఇది మహర్షిదాతా దయాళ్ మహరాజు ఆజ్ఞయని తెలిపెను. సాయంత్రము 3 గం॥ ల సమయము, సత్సంగీయులందరు ఆకలితో నుండిరి. భాయిజీ విచారగ్రస్తులైరి. మహర్షి, భాయిజీని "కబీరు సాఖీ" పుస్తకమును తీసుకొని రమ్మనెను. తెచ్చిన తర్వాత దానిని త్రిప్పి గానే, అందులో నుంచి రూ॥ 2 (రెండు) క్రింద పడెను. వాటితో శనగలు తెప్పించిరి. నానబెట్టిరి మహర్షి సత్సంగీయులకు ఒక్కొక్కరికి పిడికెడు శనగలిచ్చి, తాను కూడా పిడికెడు శనగలు తీసికొని తిని, ఆకలి దూరము చేసుకొనిరి. సాయంత్రము కొంతడబ్బు వచ్చెను. అయినను 6 మాసములు ఈ విధముగానే శనగలు తిని గడుపుదామని మహరాజు నిర్ణయము తీసుకొనిరి.

భాయిజీ మరియు దాతా దయాళుడు ప్రొద్దున, సాయంత్రము శనగలు తిని కాలము గడుపుచుండిరి. ఈ కాలములో దాతా దయాళుని వియ్యంకుడు వచ్చెను. ఎందరో బ్రతిమిలాడిరి, కాని వంటలో మార్పులేదు. అతిథికూడ నున్న కాలములో శనగెలు తిని కాలము గడిపెను. అట్లు ఆరునెలలుగడిచెను.

## పదవ సంఘటన

మహర్షి ఎప్పుడు మూడవ తరగతిలోనే ప్రయాణము చేయువారు. ఒక నాడు అలహాబాదు వెళ్ళుచుండిరి. వెంబడి భాయిజీ ఉండిరి. భాయిజీతో దాతా దయాళు డిట్లనెను. వచ్చే స్టేషనులో రైలు చాలా సేపు ఆగుతుంది స్టేషనుకు దగ్గరే ఊరుంది. ఆ ఊరిలో మన సత్సంగీలుయున్నారు. నీవుదిగి వెళ్ళి అలహాబాదు సత్సంగము గురించి తెలిపి రావాలి. భాయిజీ సరేయనెను స్టేషను రాగానే రైలు నుండి దుమికెను. తొందరలో క్రింద పడెను. చేతులు కాళ్ళు చీరుకొనెను రక్తము కారెను. అయినను పరుగెత్తి ఊరిలోని సత్సంగీయులకు

సమాచార మందించి తిరిగి వచ్చిరి. రైలు కదిలెను అలహాబాదు చేరుకొనిరి. సత్సంగము ప్రారంభమాయెను. శబ్ద పఠనము చేయుటకు అచ్చట భాయిజీ లేకుండిరి, మహర్షి భాయిజీ కొరకు కబురుచేసెను. భాయిజీ విపరీతమైన జ్వరముతో బాధపడుచున్నట్లు తెలియవచ్చెను మహర్షి స్వయముగా లేచి కొందరు సత్సంగీయులతో భాయిజీ పరున్న చోటికి వెళ్ళిరి. భాయిజీ అస్వస్థతతో మూలుగు చుండెను. ఒకరు జ్వరము కొలిచిరి మహర్షి వారితో జ్వరము ఈ క్షణములోనే నయము చేయుట సాధ్యమగునా యని అడిగెను. వారు సాధ్యము కాదనిరి, మహర్షి భాయిజీకి దగ్గరగా కూర్చుండి వారితో మాట్లాడుతూ, మాట్లాడుతూ, వీపు నిముర సాగెను. దెబ్బలు తగిలిన చోట హస్త స్పర్శ చేసిరి. ఇట్లు 10, 15 నిముషములు గడిచెను. ఈలోగా భాయిజీ జ్వరము మటుమాయయ్యెను. పాపుతగ్గెను. డాక్టర్లు మరల జ్వరమును కొలిచి పరీక్షించిరి. జ్వరము లేదాయెను భాయిజీ లేచి మహర్షికి పాదాభివందనము చేసెనుయధాప్రకారము శబ్ద పఠనము గావించిరి.

## పదకొండవ సంఘటన

దాతా దయాళుడు సంతోషములో నున్నప్పుడు తన వద్దనున్న వస్తువులు, చివరకు ధరించిన కుర్తాలు దానముచేసేవారు. ఒకనాడు సంతోషమున ధరించిన, ధోతి, కుర్తా దానము చేసి లంగోటిపై నుండెను. చలికాలము కొందరు సత్సంగీయులు ఒక శాలువ మరియు దుశ్శాలువ కప్పిరి. దాత అది కూడా దానము చేసెను. భాయిజీ మహరాజు ఇది చూచి, ఏమి తోచక తన వద్దనువ్న కుర్తా తెచ్చి, దాతాకు బ్రతిమాలి, ప్రార్థించి తొడిగించెను, దాత అది కూడా దానము చేయబోయెను.

భాయిజీ ప్రార్థిస్తూ మహరాజా! ఇది మీకొరకు కాదు. నా కొరకు, నాకు చలిగావుంది అని నివేదించుకొనెను. భాయిజీ మాటను కాదనక మిన్నకుండెను.

## పన్నెండవ సంఘటన

మహర్షి శివవ్రత లాల్‌గారు, భాయిజీ మహరాజును అన్నిరకముల తీర్చి దిద్దిరి. ఒకనాడు దాతా దయాళువు, భాయిజీతో, నందూ! నాకు రోజు గంగా నీటితో స్నానము చేయవలెనని కోరిక యున్నదని తెలిపెను. ధామ్‌నకు గంగానది

మైళ్ళు దూరము, డొంకదారి. పొలాల మధ్యనుండి నడక సాగించవలె, ...గియుటెవ్వరు ముందుకు రాలేదు. తెల్లవారు జాము 4-30 గం॥ లకు స్నానము చేయాలి. 3-00 గం॥లకే గంగానదికి బయలుదేరాలి. స్మరణచేస్తూ ...లి. స్మరణ చేస్తూరావాలి. భాయిజీ ఒప్పుకొనిరి. భాయిజీ నిత్యకార్య క్రమములో తెల్లవారి 3-00 గం॥లకు ముందే లేవటం, గంగానదికి వెళ్ళటం, నీరు తేవటం, స్నానం చేయించటం జరిగింది. ఇదే విధముగా కొన్ని రోజులు జరిగింది. తనలో ధైర్యము చేకూర్చుటకే దాతా ఈ పనిని కల్పించినాడని భాయిజీ తలపోసెను.

## పదమూడవ సంఘటన

అవి "కబీరు యోగ్" పుస్తకము వ్రాసే రోజులు, కబీరు ఫోటో అవసర ముండెను. కబీరు దాసు ఫోటో రేవాన్-సంస్థానము రాజు కోశాగారములో నున్నదని తెలిసెను. దానిలోనికి మామూలుగా ఎవరికి ప్రవేశముండదు. ప్రతి దసరానాడు రాజు యొక్క ప్రత్యేక ఆహ్వానితులు కోశాగారములోనికి, రాజుతో పాటు ప్రవేశించి, ఆ చిత్రమును దర్శించువారు. దాతా, భాయిజీని ఆజ్ఞాపించిరి. ఏదవాటి టోపిగల ఆ ఫోటో కాపిని తెమ్మనిరి. భాయిజీ దాతా ఆశీర్వాదం పొంది, ఒక ఫోటోగ్రాఫర్‌ను తీసుకొని దసరా ఉత్సవములకు రేవాన్ సంస్థాన మునకు వెళ్ళెను. అందరితోపాటు కబీరు ఫోటో కొరకు కోశాగారములో ప్రవేశించి ఎవరికి తెలియకుండా ఫోటో తీసికొని వచ్చిరి. కబీరు యోగ్ అచ్చు వేయబడెను. ముఖచిత్రం ఆ కబీరు దాసుదే! ఆయిదు పుస్తకములు రాజుగారికి పంపిరి. రాజుగారు ఆ పుస్తకముపైనున్న కబీరు ముఖ చిత్రము చూచి ఆశ్చర్యముతో పాటు కోపోద్రేకుడాయెను. తన అనుమతిలేకుండా ఫోటో తీయుట భాయిజీ పని యని, ప్రతికారము తీర్చుకొనవలెనని భాయిజీని విందుకు ఆహ్వానించుచు మహర్షికి ఉత్తరము వ్రాసిరి. దాతా దయామయుడు ఆశీర్వదించి పంపెను. భాయిజీ రేవాన్ చేరిరి. రాజును కలిసిరి, వారు కొంతసేపు ఆధ్యాత్మిక విషయాలు మాట్లాడి భోజనమునకులేచిరి. భోజనము అందించబడెను. అమాయ కుడైన భాయిజీ భోజనం చేయబోవగా, రాజుగారి మాతృశ్రీ వచ్చి భాయిజీ పళ్లెమును ప్రక్కకు త్రోసెను. రాజు కోపముతో ఊగిపోయెను. అంతట రాజు గారి తల్లి కుమారా! "భాయిజీ మన అతిథి, కొడుకుతో సమానం. కొడుకుకు ఈ విధముగా జరుగడం ఏ తల్లీ సహించదు" యని శాంత పరచెను.

## పదునాల్గవ సంఘటన

భాయిజీ ఎంతటి ధైర్యవంతుడో అంతటి సున్నిత మనస్కుడు. నిజామాబాదులో భావగారైన ఠాకూరు చంద్ర భాను సింగ్‌తో కలసి కర్రవ్యాపారము చేయుచున్న రోజులలో ఒకనాడు, భానుసింగ్ వ్యవహార విషయములో కటువుగా మాట్లాడిరి. భాయిజీ బాధపడిరి, ఆత్మహత్య చేసుకొనుటకు అడవికి బయలుదేరిరి. పెద్ద పులులుండే గుహంకు వెళ్ళిరి. అచట రెండు మూడు పులులుండెను. సమీపించి వాటి తల నిమర సాగిరి. ఇటు ఇంటివద్ద పరివారము ఆందోళన చెందుచు వెదకసాగిరి. ఎంతకు జాడ తెలియదాయెను తుదకు అడవిలో గోండులచేత వెదకించిరి. తుదకు ఒక పులి గుహలో నున్నాడని తెలుసుకొని, త్రిమాలి ఇంటికి తీసుక వచ్చిరి.

## పదిహేనవ సంఘటన

భాయిజీ ఒకనాడు దట్టమైన అడవిలో తిరుగుచుండిరి. తనకు తెలియకుండగా ఆకులతో కప్పియున్న నాగసర్పముపై పాదము పడెను. నాగ సర్పము పడగ విప్పి కాటు వేయుటకు సిద్ధ పడెను. భాయిజీ మహరాజు చేతులు జోడించి నాగసర్పముతో ఇట్లనెను— "ఓ నాగరాజా! నేను తెలియక అపరాధము చేశాను తెలియక జేసిన తప్పు క్షమించమని కోరుతున్నాను. నిన్ను బాధించాలని కాదు." నాగ సర్పము అట్లే పడగ విప్పియుండెను. మరల మహరాజు నాగునితో, "ఓ నాగదేవతా ! ఒక వేళ నేను క్షమార్హుని కానట్లైతే, కాటువెయ్యి, శిక్ష అనుభవించుటకు సిద్ధముగా నున్నాను," అని తన కుడిచెయ్యి దాని ముందుంచెను. కొలది క్షణాల వరకు ఆ సర్పము అట్లేయుండి పడగదించి తన దారిన తాను పోయెను. ఎవరైతే మనో, వాక్కాయ కర్మలచేత ఇతరులకు హాని తల పెట్టరో వారిని భగవంతుడు రక్షిస్తాడు ఇది నిజం.

## పదహారవ సంఘటన

నిజామాబాదులో మంచిప్ప అడవికి ప్రసిద్ధి. ఈ అడవిలో పులులు, చిరుత పులులు పుష్కలము. ఏ కంట్రాక్టరు కూడ వేలం పాడుటకు ముందుకు రాదు అటవి శాఖవరకు భాయిజీని ఆ అడవి తక్కువ వేలంనకు తీసుకొమ్మని

రిరి. అంత బాయిజీ మేము రాజపుత్రులము, పులులకు భయపడము. కాని ఏడాది కొరకు కాదు, రెండు సంవత్సరముల కొరకు ఇచ్చిన తీసికోగలము అని సిద్ధ పడిరి. అధికారులు ఒప్పుకొనిరి అడవి నరకుట ప్రారంభమాయెను. అడవిలోని కలప ఖండ్ల ద్వార రోడ్డు వరకు రోడ్డు నుండి లారీలద్వారా బయటకు రవానా అగుచుండెను. కొంత మంది ఖండ్లవారితో బాయిజీ అడవిలోనే ఉండు చుండిరి. అది వేసవి కాలము, నీరు దొరకదు. తమ నివాసమునకు 20గజాల దూరంలో డ్రమ్ములో నీరు నిల్వజేసిరి. రాత్రి పులులు వచ్చి నీరు త్రాగి వెళ్ళు చుండెడివి. ఒక రోజు అడవిలో తిరుగుచుండగా ఒక సరస్సు వద్ద రెండు మూడు పులులు వచ్చి నీరు త్రాగగా వీరు చూచిరి. చూచిన తడవుగా బాయిజీ "ఓ పులిరాజా! నీవు అడవికి రాజువు నేనేమొ రాజపుత్రుడను. నీవు రాత్రిపూట రాజువు. నేను పగటి పూట రాజును. పగలు మమ్ము పనిచేయనిమ్ము. రాత్రికి నీ పని నీవు చూచుకో!" అని బాయిజీ అనిరి. అప్పటినుండి ఏ పులికూడా కనిపించలేదు. కూలీలు ధైర్యంగా పనిచేయుచు పోవుచుండిరి. ఆ కంట్రాక్టులో బాయిజీకి రూ॥ 36,000/- లాభము వచ్చెను.

ఒకరోజు సాయంత్రము 6 గంటలకు ఇంటికి వెళ్లుచుండిరి త్రోవలో ఒక ముదుసలి పులి కూర్చుండి యుండెను. బాయిజీ దూరాన్నుండి పోవుచుండిరి. పులి వెంబడి రాసాగెను. బాయిజీ ఇది చూచి పారిపోయిరి. పులి కుంటుచు దగ్గరకు వచ్చెను. దానికి కనులనుండి నీరు కారుచుండెను. బాయిజీ దాని నెత్తిపై ఒక చేయి ఆనించి, రెండవ చేతితో దాని కాలును ఎత్తి చూచిరి. కాలుకు ముల్లు గ్రుచ్చి ఉంది. బాయిజీ చేతితో ముల్లు తీయాలని ప్రయత్నించిరి. కాని ముల్లురాలేదు. నోటి పంటితో పట్టి ముల్లు తీసిరి. పులికి ముల్లు దూరమాయెను. తోక ఆడించుచు అడవిలోనికి వెళ్ళిపోయెను. బాయిజీ అప్పుడు ఇంటికి వచ్చిరి.

## పదిహేడవ సంఘటన

దాతా దయాళుడు ఒకనాడు ఏదో ఆలోచించుచు, కూర్చుండిరి. ఉదాసీన వైఖరికి బాయిజీ కారణమడిగిరి. అంతటవారు, నాకు మగ సంతానములేదు. వంశోద్ధారకుడులేడు అని తన ఉదాసీనతకు జవాబు చెప్పెను. అంతట బాయిజీ నన్నే కొడుకుగా స్వీకరించండి యని ప్రాధేయపడెను. మహర్షి సంతసించి నీవు నా వారసుడవనెను.

## పద్దెనిమిదవ సంఘటన

సిద్ధిశక్తి ప్రాప్తించుట :- భాయిజీ చాలాకాలము కంట్రాక్టరుగా పనిచేసిరి. అడవిలోనే ఉండేవారు. సమయము దొరికినప్పుడు వృధాచేయకుండా సాధన చేసేవారు. గంటలకొలది సాధనలో ఉండేవారు. ముఖములో తేజస్సు, వర్చస్సులో ప్రకాశము. ఇచట నందిగుట్ట, కందికల్ గుట్టలు అను పేరుగల ఉన్న పర్వతముల వరుస లుండెను. వాటిలో కొన్ని ప్రాచీన శాసనాలు ఉండెను. అవి పాలి భాషలో వ్రాయబడెను. శ్రీవారు ఈ పర్వతములపై కూర్చుండి సాధన చేయు చుండగా, ఒకనాడు ఈ పర్వతమును చరిత్ర పరిశోధకులు దర్శించిరి. అక్కడ శిలాక్షరాలు చదువుటకు ప్రయత్నించిరి. కాని చదువలేకపోయిరి. భాయిజీ సాధనలో సమాధిస్థితికి జేరుకొనిరి. సమాధి స్థితి నుండి లేచిన తర్వాత చరిత్ర కారుల ప్రయత్నము చూచిరి. వారి అసహాయస్థితిని, చదువలేనితనమును గమనించిరి. శ్రీవారు లేచి అలా శాసనములవద్దకు వచ్చిరి. ఆ అక్షరములు అవగతమయ్యెను. అవగతమైన భాషను అనుసరించి వివరించిరి. చరిత్రకారులు సంతోషముతో వ్రాసుకొనిరి. శ్రీవారికి తర్వాత ఒక ఆలోచన వచ్చెను. అది పాలి భాష, బుద్ధుని కాలము నాటిది, ఆ భాష నాకు రాదుకదా? నేనెట్లా చదివితిని. వెంటనే దాతా దయాళునికి ఉత్తరము రాస్తూ, గురుదేవా నాకు సిద్ధిశక్తి అవసరము లేదు వాటిని తమరే తీసుకోమని వేడుకుంటున్నాను అని ప్రార్థించిరి. "నీకు ఏలాంటి కష్టము కాదు, రాదు. అవి నిన్నేమి చేయలేవు అని ప్రత్యుత్తరము వ్రాసెను.

## పందొమ్మిదవ సంఘటన

క్రీ॥ శ॥ 1948 హైద్రాబాదు పోలీసు యాక్షన్ రోజులు హిందువులు తమ ధన, మాన, ప్రాణ రక్షణకు దూరప్రదేశములకు వలసపోవుచుండిరి. భాయిజీ కూడ నిజామాబాదు నుండి రక్షిత ప్రాంతమునకు, పోవాలని ఆలోచించిరి. కాని ఆగి పోయిరి. రజాకార్లు వచ్చేడివారు. ప్రేమతో మాట్లాడెడివారు. వారు వచ్చినప్పుడల్లా ఒక పులిని చూచెడివారు. అది భాయిజీని రక్షిస్తూ ఉండేది. భాయిజీ ఇంటి పరిసరములో ఉండేది. ఒకనాడు ఆ రజాకార్లు మాటల సందర్భమున పులిని ఇంటిలో ఉంచకూడదు అది క్రూర జంతువు దానిని తరిమి వేయండి అని తమ భయం చాటిరి. అప్పుడు భాయిజీ నవ్వి, మేము అడవిలో ఉండేవారము.

పులిలాగ మా సహచర్యము ఇది మునుపటిది. చేతకాదు. ఇది నన్ను విడిచి పోవును. మీకేమి భయం లేదు యని అనెను. కాని వాస్తవానికి అచట ఏ పులిలేదు. ఆది దుష్టసంకల్పరూపమే పులిరూపము. గురురక్షణ.

## ఇరవైవ సంఘటన

ప్రతి సంవత్సరము హుజూరాబాదులో 25 డిసెంబరుకు అన్నదానము సత్సంగము జరుగుచుండెను. భాయిజీ ప్రతి సంవత్సరము అక్కడకి వెళ్ళి సత్సంగము చేయువారు. ఒక సంవత్సరము యధావిధిగా అక్కడికి వెళ్ళిరి. ఒక వ్యక్తిని చూచి భాయిజీ సమస్కరించిరి. సత్సంగీయులు ఆశ్చర్యపడిరి. సమస్కారమునకు కారణమడిగిరి. ఆ వ్యక్తి సత్సంగమునకు రావటం ప్రథమము ఇంటినుండి ఎప్పుడు బయటకురాడు. ఇది యిప్పటిది కాదు. గత జన్మ కలయిక ఈ జన్మలో మళ్ళీ కలుసుకున్నాము యని సమాధాన మిచ్చిరి.

## ఇరవైఒకటవ సంఘటన

అది 1952 సం॥పు సంఘటన, కమల్ సింగ్, దుర్గాసింగ్ దాతా దయాళ్ సాహిత్యము శ్రద్ధతో చదువువారు. వారికి సందేహాలు కలిగి, వాటి నివృత్తికి పండిట్ జగన్నాధజీ వద్దకు వెళ్ళిరి. వీరు దాతా దయాళు శిష్యులు నామదానము పొందిరి. దక్షిణ ప్రాంతమునకు ఆచార్యులుగా నియమింపబడిరి. వారి సందేహ నివృత్తి కొరకు ఎంతయో విశ్లేషించి బోధించిరి. కాని వారికి తృప్తి కలుగలేదు. కమల్ సింగ్ దుర్గాసింగ్, భాయిజీ మహరాజుకు ఉత్తరము వ్రాసిరి. రెండు వారాల వరకు జవాబురాలేదు. రెండు వారాల తర్వాత భాయిజీ మహరాజు కిషన్ పురాలో, ఠాకూరు చంద్ర భాను సింగ్ ఇంటిలో నున్నారని ఉత్తరము వచ్చెను. అది మే నెల, ఉభయులు భాయిజీ వద్దకు వెళ్ళిరి. భాయిజీ వరండాలో కూర్చుండి కొన్ని కాగితములు సర్దుతూ కనిపించిరి. దృష్టి వీరిపై పడెను. కమల్ సింగ్ రా! అని పిలిచిరి, ఆజ్ఞ దొరకిన వెంటనే దగ్గరకు వెళ్ళిరి పాదాభివందనము చేసిరి. దగ్గరలో నున్న చాపపై కూర్చుండిరి. మీ లేఖకు సమాధానమిచ్చుటకు వచ్చితినని సాయంత్రము 4 నుండి 6 గం॥ వరకు వివరణ నిచ్చిరి. లేచి మందిరము వైపుకు నడిచిరి. రాత్రి 8 గం॥ల వరకు సత్సంగ సమావేశము జరిగెను. రెండు రోజుల సత్సంగానంతరము మరుసటి

రోజు ఉదయము వారితో ఇంకేమైన సందేహాలున్నవా యని ప్రశ్నించెను. కమల్ సింగ్ మరియు దుర్గాసింగ్ పాదాభివందనములు చేసి ధన్యవాదము లర్పించిరి. ప్రసాదము పంచుటకు లేచిరి, ప్రసాదము తక్కువ, సత్సంగీయులు ఎక్కువగా నుండిరి, ప్రసాదము సరిపోదని, అరటి పండ్లను రెండుగా కోయ నారంభించిరి. ఒకటి, రెండు కోసారో లేదో భాయిజీ దృష్టిపడెను. కమల్ సింగ్ విశాల హృదయముతో పంచు. సంకుచిత భావ మెందుకు? ఒక్కొక్క టివ్వు. అపై దాతా దయ· కమల్ సింగ్ సిగ్గుపడి ఒక్కొక్క అరటి పండు ఇవ్వ సాగెను. అందరికి పంచిరి పండ్లు మిగిలెను. మళ్ళీ పంచిరి అయినను, 5,6 మిగిలియే యుండెను. "ఇది దాతాపైగల అచంచల విశ్వాసమునకు తార్కాణము."

## ఇరవై రెండవ సంఘటన

కమల్‌సింగ్ శ్రద్ధాళువు సత్సంగి. పేదవాడు. వారు, వారి సౌభాగ్యవతి మహారాజుకు చాలాసేవ చేసిరి. కమల్‌సింగ్ సహకార బ్యాంకు నుండి అప్పు తీసుకొనిరి. కాని చెల్లించలేకపోయిరి. ఇల్లు వేలం వేయుటకు తేది నిర్ణయించిరి. అంతట అతను భాయిజీ మహరాజుకు ఉత్తరం వ్రాసెను. భాయిజీ మహరాజు గిరిధర్‌సింగ్‌కు ఉత్తరము వ్రాసిరి అందు కమల్‌సింగ్ ఇల్లు వేలం వేయకముందే రూపాయలు సర్దుబాటు చెయ్యి. అట్టి రూపాయలు నేను ఇచ్చివేయగలను. కమల్ సింగ్‌కు కూడా వ్రాసిరి. గిరిధర్‌సింగ్ రూపాయలు ఇవ్వగలడు, అట్టివి తీసుకొని వేలంనుండి తప్పించుకో!

కాని గంగాధర్‌సింగ్ రూపాయలు పంపించకముందే కమల్‌సింగ్ 200 రూపాయలు కట్టి మిగతా వంద రూపాయలు వాయిదాలో కట్టుటకు ఒప్పుకొని వేలం పాటను తప్పించుకొని తిరిగి వస్తుండగా, ఒక వ్యక్తి కనిపించి రూ. 300 గిరిధర్‌సింగ్ పంపారు. తీసుకొని రసీదు ఇవ్వమనెను. కాని కమల్‌సింగ్ మహ రాజు దయతో రూపాయలు లభించినవి, వేలం ఆగిపోయినది, అట్టి రూపాయలు గిరిధర్‌సింగ్‌కు తిరిగి పంపించిరి.

కొన్ని దినముల తర్వాత భాయిజీ వచ్చిరి. ఓయీ! కమల్‌సింగ్ ఫకీర్ నుండి వచ్చిన సంపద తిరిగి పంపితివి. మంచిదికాదు. మంచిదికాదు యని రెండు సార్లు అనిరి. కమల్‌సింగ్ ఆందోళన చెందుచుండగా మరల మరల కమల్‌సింగ్

[illegible] కోపంలేదు. నీవు నీ కాళ్ళపై నిలబడుటకు ప్రయత్నించావు. సంతోషము [illegible] కమల్‌సింగ్ కొంత ఊరట చెందెను.

## ఇరవై మూడవ సంఘటన

మహారాజు హన్మకొండ పర్యటనలో నున్నప్పుడు, కమల్‌సింగ్ వారి [illegible]. గది ఊడ్చుట, బట్టలుతుకుట. గదికి కాపలాకాయుట వీరి పని. ఒకనాడు వేంపల్లి రాజేశ్వర్‌రావు మరియు కొందరు సత్సంగీయులు వచ్చి [illegible]. కమల్‌సింగ్ గదివద్ద కాపలా ఉండెను. ఎవరిని లోపలికి రానివ్వవద్దని [illegible]. అవసరము లేనివారు పోవచ్చుననికూడా ఆజ్ఞాపించిరి. కొందరు [illegible]. అపుడు వేంపల్లి రాజేశ్వర్‌రావు నుద్దేశించి ఏం సత్సంగివయ్యా! బాబాస్వామి ధామ్ అభ్యాసివి. నమ్రతరాలేదు, పైగా సత్సంగంలో ఆభాస్యం చేస్తున్నానంటున్నావ్. సత్సంగంపై అభ్యాసము చేసినవారు నిప్పులో నిలుచున్నా ముఖంపై మార్పు రాకూడదు. నన్ను చూడు. నాకు విరోచనాలు. ఎన్నియోసార్లు [illegible] విడిచాను. బలహీనుడనయ్యాను. మృత్యుముఖంకడ నిలుచున్నాను. నా ముఖంపై కాంతి తగ్గినదా? విచారము ఆవరించినదా? యని ధైర్యము చెప్పిరి.

## ఇరవై నాల్గవ సంఘటన

వేములవాడ నర్సింగరావు ఇంట్లో సత్సంగము. శ్యామ్‌రావు వెంబడి ఉండిరి. మూటపల్లి నుండి వేములవాడ వచ్చి, నిజామాబాదు బస్సు ఎక్కిరి. కండక్టరు టికెట్టు ఇచ్చునపుడు బస్సు కేవలం మెట్టుపల్లివరకే వెళ్లునని, మెట్టుపల్లి వరకు టికట్టు ఇచ్చెను. టికట్టు ఇస్తూ శ్యాంరావును, మహారాజుగారి పేరు, ఊరు అడిగెను. తెలిపిన వెంటనే కండక్టరు భక్తితో పాదాభివందనము చేసెను. నా జన్మ ధన్యమైనదనెను. నేను ఎన్నియో రోజులనుండి వారి దర్శన భాగ్యము కొరకు ఎదురుచూస్తున్నాననెను. డ్రైవరుకు తెల్పి బస్సు వేగముగా సమయము నకు ముందే మెటుపల్లి చేరునట్లు చేసెను. అక్కడినుండి నిజామాబాదు పోయే బస్సుకు అందించెను. కండక్టరు స్వయముగా తువ్వాల పరచి మహరాజును సీటుపై కూర్చుండజేసెను. ఎప్పుడైతే నిజామాబాదు చేరిరో బస్సులో తువ్వాలు మరచిపోయిరి. అది శ్యామ్‌రావుది. మహరాజు ఇంటిలో భోజనము చేసిరి. శ్యామ్‌రావు హైద్రాబాదుకు బయలుదేరు సమయమున పెద్ద తువ్వాల కప్పి పంపిం

చెను· మొదట శ్యామ్‌రావు నిరాకరించెను. కాని మహరాజు మనస్సులో వస్తువు పోయినదనే భావనను దూరం చేయుటకు బలవంతముగా అందించెను.

## ఇరవై ఐదవ సంఘటన జగిత్యాల పర్యటన

భాయిజీ మహరాజు, శ్యామ్‌రావు జగిత్యాల పర్యటనలో నుండిరి. సత్సంగమునకు కొద్ది నిముషములకు ముందు శ్యామ్‌రావుతో శ్యామ్‌రావు మనస్సును కుదుటపరచాలి. చెలరేగిన అశాంతి ఆవరించును. మనస్సు ఒకచోట నుంచనివారు చంచల మనస్కులు. ఏ పనీ చేయలేరు.

ఇంతలో శ్యాంరావు బట్టలు ఉతుకుటకు వెళ్ళెను. హారతి ప్రారంభమాయెను. హారతి వినగానే బట్టలు అక్కడనే వదిలి, ఆడ్డుపంచెతో సత్సంగములో కూర్చుండెను. దాదాపు అర్ధనగ్నముతో నుండెను వారికి హైద్రాబాదు పోవలసియుండెను. కాని భాయిజీ నిజామాబాదు తీసుకువెళ్ళెను. భోజనాంతరము ఒక బట్టల మూట తెచ్చి ఇచ్చెను. అందులో ధోవతులు, రెండు కమీజులు, రెండు కోట్లు, ఒకటోపి యుండెను. భాయిజీ శ్యాంరావు జగిత్యాలలో బట్టలు లేకుండా యున్నస్థితి గమనించెను. శ్యాంరావు మొదట నిరాకరించినా తుదకు మహరాజు ప్రసాదమని స్వీకరించెను.

## ఇరవై ఆరవ సంఘటన

దాతా దయాళ్ మహరాజు తన జీవిత ప్రయాణ అంతిమ మజిలీలో భాయిజీకి ఉత్తరం వ్రాసిరి. భాయిజీ! నేను బహుదూరము ప్రయాణం చేస్తున్నాను. ఒకసారి దర్శించుకో, వెంటనే భాయిజీ ధామ్ జేరిరి. మహర్షి పాలలో అభిషేంచమని కోరెను. భాయిజీ గోపిగంజ్ వెళ్ళి 100 శేర్ల పాలను తెచ్చి అభిషేకించి పూజించెను. దాతా ప్రసన్నులైరి. ఆశీర్వదించిరి. ధామ్‌కు రావలదని శాసించిరి.

## ఇరవై ఎడవ సంఘటన

పూజ్య ఆనందరావుగారు దేవరకొండలో పేషకారుగా పనిచేయు రోజులలో నాగపూర్‌కు బదిలీ జరిగెను. నాగపూర్ బరారు సంస్థానములో నుండెను. అంత దూరం పోవుటకు మహరాజు ఇష్టపడకుండిరి ఆనందరావు, భాయిజీతో మహరాజు

నా సంపాదనలో ఇల్లు ఏలాగు కట్టలేను, పిత్రార్జితమైన ఇల్లు దక్కించుదామంటే నాగపూర్‌కు బదిలీ అయింది, వచ్చే వరకు ఇల్లు ఉంటుందో లేదో అని తన ఆతురతను వెల్లడించిరి.

అప్పుడు బాయిజీ ఆనందరావు దాతా నిన్ను ఉన్నత స్థితికి గొని పోవాలని అనుకుంటున్నాడు, నీవు తప్పకుండా వెళ్ళు, నీ ఇంటికి నేను కాపలా ఉంటాను. రక్షించే భారము వాదియనెను. పూజ్య మహరాజు నాగపూర్ వెళ్ళిన కొలది రోజులకే పోలీసు యాక్షన్ జరిగెను. హైద్రాబాదు నైజాం రాజ్యం. ఇండియన్ యూనియన్‌లో కలుప బడెను. నాగపూర్ కార్యాలయము నుండి హైద్రాబాదు వచ్చిరి. నిజామాబాదులోని తన ఇల్లు చెక్కు చెదరకుండా యుండెను.

## శ్రీశ్రీశ్రీ ఆనందరావు మహారాజు స్వయముగా తెలిపిన సంఘటనలు

"నేను సికింద్రాబాదులో ఒక చిన్న ఇంట్లో నివసించే వాణ్ణి. బాయిజీ ఎప్పుడు వచ్చినా మా ఇంటికి వచ్చేవారు. నీ విశాల హృదయము మాదిరిగా నీ ఇల్లుకూడా విశాలమగును యని ఆశీర్వదింతురు.

బాయిజీ మహరాజు మరియు పరమ దయాళ్ మహరాజు ఒకసారు మా ఇంటికి వచ్చినా పేదతనము జూచి జాలిపడిరి. నిజామాబాదులోని నా తండ్రిగారి ఇల్లు అమ్మివేయమని బాయిజీ సలహానిచ్చిరి. నా తండ్రి గారింటికి మంచి విలువ వచ్చెను. అట్టి ద్రవ్యముతో ప్రస్తుతము నేనున్న ఇల్లు కొంటిని. ఇల్లు కొన్న తర్వాత కూడా నా వద్ద రూ॥ 12000/- మిగిలి యుండెను. అట్టి రూ॥ ల గురించి బాయిజీతో విచారించితిని. ఇది నీ సోదరునికి చెందాలని ఆయనకు కూడా ఒక ఇల్లు ఖరీదు చేసి ఇచ్చి నీ బాధ్యతను పూర్తి చేసుకోమని సలహానిచ్చిరి. నేనట్లే వారి ఆజ్ఞను శిరసావహించితిని. మా కుటుంబము సంతోషముతో కాలము గడుపుచుండెను. నేను వారి ఆజ్ఞకు బద్ధుడనైయుంటిని.

2. బాయిజీ వద్దకు నేనొకసారి దర్శనార్థము వెళ్ళితిని, నా ఆర్థిక పరిస్థితి బలహీనముగా నున్నదని బాయిజీకి తెలుసు. అయినను 5 మేలురకం మామిడి పండ్లను తీసుకొని వెళ్ళి సమర్పించితిని. తెల్లవారి వారు 100 మామిడి పండ్లు గొని బుట్టలో పెట్టి నా యింటికి పంపారు.

3 భాయిజీ శిక్షణ పద్ధతి, చాలా విలక్షణముగా ఉంటుంది. ఒకసారి సత్సంగ సమావేశమునకు పూర్వము, భాయిజీ మహరాజు పరమ దయాళ్ మహరాజు ఒక గదిలో ఆధ్యాత్మిక విషయాలు మాట్లాడుచుండగా, ఆనందులవారు వారి నుద్దేశించి "అయ్యా! నా ఆర్థిక పరిస్థితి బలహీనముగా నున్నది. పరివారము గడచుట కష్టముగా నున్నది ఎవరైనా ఆసాములు తమంతటతాముగా వచ్చి డబ్బులిచ్చిన తీసుకోవచ్చా ? యని మౌనం వహించిరి. అప్పుడు భాయిజీ మంచిది, తీసుకొండి మీ ఇష్టంయని సత్సంగ సమావేశమునకు వెళ్ళిపోయిరి.

తెల్లవారి ఒక గదిలో కూర్చుండి యుండగా, గదిలోని నీరు బయట పోవుటకు ఏర్పరిచిన కాలువ నుండి కొంత మురికినీరు బయట నుండి వచ్చి చేరెను. ఆ మురికిని చూపిస్తూ నందుభాయి మహరాజు, ఆనందరావు ! చూడు బయట నుండి వచ్చిన ఆ మురికి నీరు పోవుటకు ఎన్ని మంచి నీళ్ళ బిందెలు అవసరము తెలుసా యని ప్రశ్నించిరి.

మొదట నాకిది అర్థము కాలేదు. ఆలోచింపగా తాను నిన్న అడిగిన విషయము జ్ఞాపకమునకు వచ్చినది. ఓహో ! నిన్నటి రోజున అడిగిన లంచం ఉదంతము గురించి సంజ్ఞారూపకముగా వలదని ఆదేశించుట కాబోలుయని అర్థము చేసుకొనిరి. నాటి నుండి అట్టి అప మార్గపు డబ్బును తలంపుకైనా రానియ్యలేదు. ఇది గురుదేవుల శిక్షణ.

4. క్రీ॥శ॥ 1973 నాటి సంఘటన. అనంత చతుర్దశి మహరాజు గారి జన్మదినము, ఆనాడు ప్రత్యక్షముగా దర్శించు అభిలాషతో నేను నిజామాబాదుకు వెళ్ళితిని, స్టేషను దిగిన వెంటనే వర్షము ప్రారంభమాయెను. వానకు పూర్తిగా తడిసిపోయితిని. తడిసిన బట్టలతోనే మహరాజు [భాయిజీ] ఇంటికి చేరితిని. అచట గజరాజు మహేష్కర్ మరియు ఇద్దరు సత్సంగీయులు కూర్చుండియుండిరి. నేను వెళ్ళిన వెంటనే నన్ను చూచి భాయిజీ లేచి నన్నాలింగనము చేసుకొనెను. నా బట్టలు తడిసియుండెను. బట్టలు మార్చుకో యని బట్టలిచ్చిరి. చాలా విచారించిరి నేను నీ వద్దనే ఉన్నాను ఎందుకింత శ్రమయనిరి. మీ జన్మదినం నాడు ప్రత్యక్షముగా మిమ్ము దర్శింతమని వచ్చితినని అంటిని, అంతవారు గదిలోనికి వెళ్ళి, ఒక కొబ్బరికాయ, ఒక రూపాయి తెచ్చి నాచేతిలో పెట్టి నమస్కరించిరి నేను దాతా దయాళ్‌గారి ఆజ్ఞ మేరకు నా కర్తవ్యము నెరవేర్చితిని, ప్రస్తుతం వృద్ధాప్యం. ఇక నుంచి నీవు దీనిని సంభాళించుమని కొన్ని బాధ్యతలు అప్పగించిరి.

(1) సత్సంగము చేయుట
(2) నామదాన మిచ్చుట
(3) బాబా విషయాలు ప్రచారము చేయుట.

అప్పటి నుండి నేను నా పరిమిత బుద్ధితో శాయశక్తుల ప్రయత్నము చేయుచున్నాను.

## ఇరవై తొమ్మిదవ సంఘటన

[illegible] మహారాజు హైద్రాబాదు వచ్చినపుడు ఛంగామల్ ఇంటిలో బస చేసినారు. అతడు ఉత్తమ సేవాతత్పరుడు. భాయిజీ అనారోగ్య పరిస్థితిలో ఛంగామల్ మరియు అమర్‌నాథ్ పెద్ద పెద్ద డాక్టర్లకు చూపి వైద్యము చేయించిరి ఎంతయో సేవ చేసిరి. వారు ధన్యులు, వారి గురుసేవ ధన్యత జెందుగాక!

## ముప్పయ్యవ సంఘటన

మహారాజు గారి సుపుత్రులు శివ మంగళ్‌సింగ్‌గారు నిజామాబాదులో [illegible]రి అడ్వకేటు. మితభాషి, సజ్జనుడు. మహర్షి దాతా దయాళునిచే నామ సంస్కారము పొందిరి తన పితృదేవులు అనారోగ్యముతో నున్నప్పుడు మరియు ఆపరేషన్ జరిగినప్పుడు శివ మంగళ్‌సింగ్‌గారు తండ్రిగారికి ఎన్నియో దినాలుగా సేవజేసిరి. ఎంతయో డబ్బు ఖర్చు చేసిరి.

మాతాజీ ఆదర్శమహిళ మహారాజు గారి సేవ అమితముగా చేసిరి. నిద్రాహారములు మాని, సుశ్రూషజేసిరి మహారాజు రెండు రోజులు మంచినీరు ముట్టనందున మాతాజీ కూడా అన్న-పానీయములు రెండు రోజుల వరకు ముట్టలేదు.

**మాతాజీ ధన్యజీవి ! పుణ్యవతి.**

# సత్సంగ వచనములు

28-06-1918

## కర్మ-ఉపాసన-జ్ఞానము

భాయిజీ మహరాజు సత్సంగ ప్రవచనము సంక్షిప్త రూపంలో నిచట నివ్వబడినది.

కర్మ అధిష్ఠాన దేవత గణేశుడు. గణేశుని వాహనము మూషికము మనసు మూషికమువలె చంచలమైనది. ఉపాసన అధిష్ఠాన దేవత విష్ణుమూర్తి. ఆయన వాహనము గరుడుడు, మనస్సు విహంగము వలె ఆకాశయానము చేయుచు భూమ్యాకాశమును కలుపును. జ్ఞానము యొక్క అదిష్ఠాన దేవత శివుడు. శివుని వాహనము నంది. నంది ఏమాత్రము అలజడి లేకుండా ఒక చోట కూర్చుండును. జ్ఞానము ద్వార మనస్సు నిశ్చలమగును, చంచల మనస్సు స్థిరపడును. ఈ మూడింటికి అతీతమైనది నాల్గవ పదము గురుపదము సర్వము ఇదియే! దీని కొరకు ఎన్నియో యత్నములు చేయవలసియుండును. గురువు పట్ల వ్యతిరేకత ఉండకూడదు.

నేను మిక్కిలి నిష్కల్మశముగా, నిరాడంబరముగా నుందును. రాధాస్వామి మార్గములో చాలామంది గురువులున్నారు. వారి దగ్గరకు పంపిస్తుంటాను. గురుపదవి భారము నాకేల? నిజమైన జిజ్ఞాసువులు నావద్దకు వస్తుంటారు. వారికి గురుచరణ మార్గము చూపిస్తుంటాను. గురువుగా కాకుండ సోదరునిగా, మిత్రునిగా. కాలము వృధా చేయువారంటే నాకు గిట్టదు. నిజమైన జిజ్ఞాసువులపై దాతాకు దయ కలుగును. మనం ఆ భగవంతుని బిడ్డలము. బిడ్డలను కాపాడుట తండ్రి బాధ్యత కదా!

(1) ఏకత్వ-అనేకత్వ వాదనలు విడిచి పెట్టండి. (2) సంత్ మార్గము పీటికన్న ఉన్నతమైనది. (3) కర్మము, ధర్మం దైవార్పణ భావములో చేయుము. (4) ఆత్మ నిరాకారము జీవునితో విడివిడి వేరుగా యున్నది. (5) యదార్థ స్థితి తెలుసుకో. (6) ఆందోళన చెందకు. (7) గురు పదవి అన్నింటి కన్న గొప్పది (8) ఎవరినైనా ఇష్టదైవముగా ఆరాధించవచ్చును. (9) గురువు

గాని, దైవముగాని నరరూపములోనే ఉంటాడు. (10) ఇందులోనే సందేహనివృత్తి కాగలదు. (11) పరమార్థమునకు గురువు అవసరము. (12) గురువే మూలము వారి అభీష్టమునకు గురువు బద్ధడవై యుంకుము. (13) వారి సంకల్పమే-దైవ సంకల్పము, శిరోధార్యము. (14) ఆజ్ఞానువర్తివై యుండుము. లాభము జరుగును. (15) లోకము స్వార్థపూరితము, లోక వ్యవహార సంబంధమునకు దూరమై, భగవంతునితో జత కలుపుము.

రాధాస్వామి మార్గము అందరికీ సంబంధించినది. సురత్-శబ్ద యోగము సుళువైన సహజయోగము. దీనిని వయోబేదము లేకుండా వృద్ధులు, పిల్లలు, స్త్రీలు, పురుషులు అందరు చేయవచ్చును. గురుని చూపులో చూపు నిలపాలి. వాని కన్నుల నుండి ఆధ్యాత్మిక ధార ప్రసరించి అది అర్హులను ప్రభావితం జేస్తుంది. అందుకే గురు సాన్నిధ్యము చేయాలి. సేవ, సుశ్రూష చేసి, వారి దయకు పాత్రులు కావాలి.

గురు వచనములలో ఆధ్యాత్మిక శక్తి ఉంటుంది. అది ఆత్మఉన్నతి కలుగజేసి నీ నిజరూపమును తేట పరుచును. ఇది సులభ పద్ధతి. సదా గురు చింతనలో నుండాలి. స్థితి తప్పక మారుతుంది.

మనో, వాక్కాయ, కర్మల ద్వా గురుసేవ జేయాలి. సత్ గురువు, సత్సంగము, సత్ నామముతో సంబంధము ఏర్పరుచు కోవాలి. ఇవి ఆధ్యాత్మిక ఉన్నతికి చక్కని సాధనాలు గురువు కారణ రూపము. స్థూలము నుండి కారణ రూపమునకు వెళ్ళాలి. ఉన్నతమైన ఆదర్శము, విచారము ఉండాలి. గురువును పరిమితముగా యోచించకూడదు. రాధాస్వామి మార్గములో ఇష్టరూపమును మనో మందిరములో ప్రతిష్ఠించిన ఒకనాడు రాధాస్వామి పదము పొందుదువు. శరణాగతుడవైనచో నీ కార్యము నెరవేరును. గురువు మాంసముతో కూడిన అస్థికల ఆకారము కాదు. స్థూల, సూక్ష్మ రూపముల కతీతమైన కారణరూపం గురువుది. అతని అభీష్టము మేరకు నడచుకో! వారు ఏది చేసినా మంచినేచేస్తారు. మనలోని శక్తి ఆ పరాత్పరునిదే! ఎల్లవేళల సంతృప్తి జెందు. "సంతుష్టి సతతమ్ యోగి" గుర్తించుకో. సదా అతని ధ్యానములో నుండుము విశ్వసించు-ఫలముపొందు.

రాధాస్వామి

# భాయిజీ మహారాజు సత్సంగము

ఈ ప్రపంచము ఒక హోమగుండము. దీనిలో త్రివిధ దుఃఖాన్ని, ప్రజ్వరిల్లు చుండును. అగ్ని వేగము విపరీతము. మానవుడు దుఃఖాగ్నిలో పడి మండుచున్నాడు. రక్షించువారు ఎవరు? ఓదార్చు వారు ఎవరు?

ఈ దుఃఖనివారణకే సత్పురుషుల సత్సంగము. అది అమృత ధార కురిపించి, దుఃఖాగ్ని తాపమును చల్లార్చి శాంతిని చేకూర్చును. సర్వ దుఃఖమును నివారించుటకు ఇదియే అధారము. ఎవరైతే దీనిని ఆలంబన చేసు కుంటారో వారు భవ సాగరము నుండి తరించుటయేగాక, సాంగత్యములో నున్న వారు కూడ కడతేరుట నిజము.

మురికి కాలువలు గంగానదిలో కలిసి పవిత్రమైనట్లు, కసాయి వాని వద్దనున్న ఇనుపకత్తి, పరుసవేదిని తాకి బంగారమైనట్లు, చందనము వద్ద నున్న మొక్కలు సువాసనను వెదజల్లినట్లు, సత్పురుషుల సత్సంగ సాంగత్యము పామరులను పండితులజేసి ప్రభావితము జేయును.

సత్సంగ మనగా సత్తు యొక్క సహవాసము. అది సద్గురువు నివాసము సత్ యొక్క బోధ జీర్ణించుకున్నవారు, శ్రద్ధ భక్తిచే సంపన్నులగుదురు. ప్రేమ తత్వమలవడును. భక్తుల సహవాసము చేకూరును. పూర్ణపురుషుని సేవ, పరమార్థ సంస్కారములను మేల్కొలుపును. నీటి అలల వద్ద నున్న మనిషి నీటి తుంపరలకు ప్రభావితమైనపుడు, చేతనము వద్ద చేతనము, చైతన్యము పొందక పోవుట ఎట్లు?

ఉదా॥ నీటి సరస్సు వద్దకు వెళ్ళిన శీతలము, అగ్నిగుండము వద్ద వెచ్చదనము పొందినట్లు, చైతన్యము వద్ద చైతన్యము స్పందించక పోవునా? అట్లాగే సద్గురువుల వద్దకు వెళ్ళినపుడు, వారి సత్సంగము విన్నప్పుడు, వారి ప్రభావము పడక పోదు. తప్పక పడును. సత్సంగ మహిమ చాలా గొప్పది.

[illegible] మహిమ వలన తాను వెలిగొంది. ఇతరులను వెలిగింప [illegible]. [illegible] ప్రకాశ ఆవరణలోనికి జేరుటలో తన్నుతాను, గురువును [illegible] సన్నింతురు. ఇది ద్వైత భావము, ఆ ప్రకాశపు ప్రభావము వలన, [illegible]. దీపము పురుగు దీపము వైపు వెళ్ళి, దీపములో ఐక్యమై [illegible] లీనమగును. ఇది అద్వైతము. ఇప్పుడు అతని జీవితము [illegible]. గురుపుది.

[illegible] మైం తబ్ గురునహీ, జబ్ గురుహై మైనహీ।
ప్రేమ గలి అతి సాంకరీ తామే దూన సమాయ్॥

[illegible] ఇనుప ముక్కను బంగారముగా మార్చును. దాని విలువ [illegible]. అది ధాతువుగానే మిగిలి యుండును. కాని సద్గురువులు తన [illegible] వారిని, తనంతవారిగా జేయుదురు. ద్వంద్వము పోయి ఏకత్వ [illegible]ర్పడును.

పారస్ జార్ సంత్‌మే యహీ అంతర్ హై జాన్।
వహ లోహ కంచన్ కరే, యహ కర్‌తే ఆప్ సమాన్॥

అదియే సద్గురు మహిమ. ఈ జగత్తులో దుఃఖితులెందరో ఆ దుఃఖమును [illegible]రము చేసిన లేదా వారు స్వీకరించి తనంత వానిగా చేయువారు చాలా అరుదు. [illegible]రే సద్గురువులు.

దో॥ సుఖ్ దేవే దుఃఖ్‌కో హరన్ మిటే సచ్ అపరాధ్।
కహె కబీరు వహ కబ్ మిలే పరమసనేహీ సాధూ॥

## సత్సంగములో రకములు

సత్సంగము బాహ్యము, అంతరంగము యని రెండు రకములు. బాహ్య సత్సంగములో, గురువు వారి వచనములను శ్రద్ధతో వినుట, ఆలోచించుట పునఃశ్చరణ చేయుట. వినుట యనగా ఒకచెవితో విని, రెండవ చెవితో పార, ద్రోలుట కాదు, విన్న దానిని, ఆలోచించుట, మనన చేయుట, లీనమగుట తల్లీనత జెందుట.

## అంతర్ముఖము

అంతర్ముఖము వలన ఒక ప్రత్యేకమైన ధ్యానను ఒక లక్ష్యముపై ఉంచి, చిత్తమును ఏకాగ్రముజేసి ఘటములో మార్గము నిర్దేశించుకోవలయును. సాధనలో నిమగ్నము కావలయును. అట్టి సాధన నింపాదిగా తన పనిని సాధించుకొనును. జీవాత్మపై ఎన్నియో పొరలు ఆవరించి యుండును. ఆ పొరలను మెల్ల మెల్లగా తొలిగించి పరమ తత్వము వరకు చేరుకొనుట. ఈ పద్ధతినే సురత్-శబ్దయోగమందురు.

## అంతర్ముఖ బహిర్ముఖ సత్సంగము

మానవుడు తన ఆలోచన సరళిలోనే నడుస్తాడు. తన, ఆలోచనవాసన యొక్క స్థూలరూపమే మానవుడు. ఎవరు ఎట్లు విచారింతురో, అట్లే మాట్లాడు దురు. అట్లే నడవడిక ఉండును. ఎవరు ఎట్లు విచారింతురో అట్లే రూపు దాల్చుదురు. మరియు వారి స్వభావములను బట్టి శరీరము, మనస్సు ఆత్మ యొక్క పరమాణువులు అట్లే ఒక స్వరూపమును దాల్చును. సత్సంగములో దొరకు సుఖము, శాంతి, వేరెవరికి ఎక్కడ దొరకదు. సత్సంగము ఒక బలమైన ఆధ్యాత్మిక పాఠశాల. ప్రేమ, వాత్సల్య పాఠాలు చెప్పబడును. ఇది బాహ్యమైన సత్సంగమహిమ.

అంతర్ముఖ సత్సంగ మహిమలో ఈశ్వర లీల అంతరమున గోచరించును.

అంతర్గత అభ్యాసము లేదా సాధన అంతఃకరణకు సంబంధము కలదు. ఈ సత్సంగములో కాలము, మాయచే చిక్కబడదు. మానవుడు దీనిలో ప్రవేశించి తన్నుతాను మరచి పోవును. తన్నుతాను లీనమైనప్పుడు కష్ట-సుఖాలు అనుభవించడు.

సత్సంగము చేయుడి. ఇది స్వాప్రేమ పూర్వక సందేశము. అక్కడి వాయు మండలము నిర్మలమై పవిత్రమై మిమ్ము ఆధ్యాత్మిక సాగరములో ముంచి వేయును. మీ స్వరూప స్వభావాలు మారి పోవును. సావధానులై, నిర్మల చిత్తముతో ప్రతిరోజు సత్సంగము వినుడి. మీరు మనస్సు, ఇంద్రియములను

నిగ్రహించు శక్తిని సాధింతురు. సద్భావనలతో, సదాచారులై, ఆధ్యాత్మిక సాగరములో అమృతపానము గ్రోలుదురు. సత్సంగములో వెళ్ళి ఆ పరాత్పరుని ప్రేమతో స్తుతించుడి. ఆలాపించుడి, ధ్యానించుడి, మనస్సు మనో, వాక్కాయ కర్మలచే శుద్ధి పొందుదురు. ఆ దైవ స్వరూపములో మారి పోవుదురు.

మూరఖ్ జన్ కోహీ మరమ్న జానే ॥
సత్సంగ మే అమృత్ బరసే ॥

సంతుల సత్సంగము వలన శాశ్వత సంపద దొరుకును. అది జన్మ జన్మలకు తరగని సంపద. సత్సంగ లక్ష్యము శారీరిక, మానసిక, ఆధ్యాత్మిక వాసనల నుండి విముక్తి జెందుట సాధువులను సత్సంగీయులను హెచ్చరించున దేమనగా మనసా, వాచా, కర్మణా ఎవరిని బాధపెట్టకూడదు.

హింసించడము, మనస్సును క్షోభ కలిగించుట మహాపాపము.

అహింస మనస్సుకు సాంత్వన కలిగించుట మహాపుణ్యము.

వాద వివాదాలు విడిచిపెట్టండి. మన ఆలోచనలను బలవంతముగా ఇతరులపై రుద్దకండి.

# సద్గురువు-ప్రియ శిష్యుడు

సాధనలో పుస్తక జ్ఞానము సరిపోదు. ఆత్మజ్ఞానము, ఆత్మద్వారనే ఉన్నతి జెందును. ఋషి, మునులు బ్రహ్మవిద్య నభ్యసించుటకు ఎల్లప్పుడు. గురువును ఆశ్రయించి ఆరాధించిరి. వేదములు, ఉపనిషత్తులు ఎన్నియో వున్నా, బ్రహ్మవిద్య కేవలం గురువుద్వారానే సాధ్యపడేది. వేదములను పఠించిన ఫలితములేదు. ఈ విద్య ప్రత్యేక సాధన-సంపన్నుని ద్వారనే సంక్రమించును. అతడే గురువు. అతని విచారధారను జీర్ణించుకున్న వాడే శిష్యుడు. గురువు పరిశుద్ధాత్ముడై ఉండవలెను. శంఖములో పోసిన తీర్థము వలె శిష్యుడుండవలె. బీజము-క్షేత్రము రెండు గొప్పవిగా ఉండవలె. సత్సంగ వచనములు చెప్పువాడు ఆచరణ యోగ్యుడై, ఉండవలె, జిజ్ఞాసువుకు అర్హత కావాలి. ఈ ఉభయుల కలయిక వలన నిద్రాణమైన ఆత్మ మేల్కొను సమయమాసన్నమగును. శిష్యుడు క్షణికావేశములకులోనై, ఆధ్యాత్మిక జగత్తులో ప్రవేశము చేసిన అది శాశ్వతముకాదు. అతడు వ్యవహార జగత్తుకు లొంగుతాడు, ఉదాహరణకు తన సమీప బంధువు చనిపోయినప్పుడు, ఈ జగత్తు నశ్వరమని భావించువాడు, తనకు వ్యవహారములో నష్టము వచ్చినపుడు సమాజముపై ద్వేషము పెంచుకొనువాడు, సంభాషణ చాతుర్యము వలన జగత్తు మిథ్యయని భావించువాడు ఈ కోవకు చెందును. వీటిని అధిగమించి, తన లక్ష్యము విడనాడని వాడే సరియైనవాడు. తుది శ్వాస వరకు స్థిరంగా ఉండవలెయును. నిజ అనుభవము లేనిది. మూల్యంలేని గొప్పవస్తువు వంటిది అందుకే అన్నారు.

"గురు కీజియె జాన్‌కర్, పాని పీజియె ఛాన్ కర్ !" బాహ్య గురుని ధ్యానించిన అతని ఉపదేశ వచనములు శిష్యునిలో నిద్రాణమైయున్న ఆత్మను జాగృతి పరచును. గురువు ఆదర్శము, ఇష్టము, లక్ష్యము. ఇవి తెలియని వారు గురువు చేయడము వ్యర్థము. తొలుత మన హృదయం పరిశోధించాలి. సత్యమును తెలుసుకొను ప్రబల కోరిక ఉందా?

సంత్ సద్గురువులు వ్యవహార గురువులు కాదు. సాంఘిక కట్టుబాట్లు ఉండవు, శిష్యుని కర్మవలలో జిక్కకుండా దూరము చేయుదురు. కేవలము పరమార్థ శిక్షణ ఇత్తురు. ముక్తి పదమునకు అధికారులను జేయుదురు. సత్ సద్గురును నరుడుగా భావించకూడదు. సమాజ ఉద్ధారణకు మానవునిగా అవతరించినది నిజము ఆతనిరూపము పరమార్థ స్వరూపము. గమ్యము పరమార్థము అవస్థాత్రయముల నుండి దాటవేసి నాల్గవ పదములో జేర్చువాడే నిజమైన గురువు. అతడు నిస్వార్థ సేవజేయువారు. వారు కాలమాయకు జిక్కరు.

## సత్ నామము

సత్ నామము సత్యమైనది. ఇది నిజ నామము దీని ధార శరీరములో నున్నది. పిండమే బ్రహ్మాండము పిండము బ్రహ్మాండము యొక్క ప్రతిరూపము సూక్ష్మరూపము శరీరములో ఉన్న సత్యనామాధారను, నాధారము చేసుకొని గమ్యస్థానము చేరు అవకాశము దొరకుతుంది. ఈ గమ్యస్థానమును అనహద రాగము లేదా సత్యనామ మందురు.

నామ మనగా నేమి? నామము అంతరంగ శబ్దము. ఇది గడియారము టిక్ టిక్ వలె ఎల్లకాలము వినిపిస్తూ ఉంటుంది. దానిని శృతి అంటారు. శృతియనగా వినిపించేది, గురువు ఈ ధ్వనిని విను ఉపాయము చెపుకారు. సాదన వలన తన ఘటములోనే వినిపించును. నామము మరియు నామధేయునిలో భేదములేదు. నామము దొరకని వారు, బహుదూరమున్నవారు, ఆ సత్ స్వరూపము చూడవలెనన్న నామ మనె రెక్కలు దాల్చి పైకెగిరి పోవలెయును. అతనిని పొందవలెనన్న పదే పదే నామముచ్చరించవలెను. హృదయము స్వచ్ఛత లేకున్న విచారించకు. మనస్సు ఏకాగ్రతలేకున్న గాబరా పడకు. వ్యవహారములో ప్రపంచము కష్టపెట్టెనా? ఫరవాలేదు, కేవలము నామముతో సంబంధం కుదిరించుకో! పైవన్ని కాలి ఖూడిదయగును. నీవు కష్టపడకుండా పరిశుద్ధుడవగుదువు. నీవు ఏ స్థితిలో నున్నావో విచారించకు. పవిత్రుడవా? అపవిత్రుడవా? విచారించకు కేవలము నామముచ్చరించు. అగ్ని దగ్గర నున్న వేడిమి, నీటి దగ్గర యున్న చల్లదనము ఏవిధముగా తన ప్రభావము చూపునో అదే విధముగా నామము తన ప్రభావము చూపును. నీవు ఏవిధముగా నైనా నామముచ్చరించు. భావము, అభావము, క్రోధములోగాని, శాంతములోగాని

శ్రద్ధతోగాని, అశ్రద్ధతోగాని, ఏమైనగాని నామము మాత్రముచ్చరించు. దాని ప్రభావము తప్పకుండ ఉంటుంది. నామమనగా ఏమనుకున్నావ్? దాని ప్రత్యేకత ఉంది. నామము శబ్దము, శబ్దము గుప్తము అప్పుడు అనామము, శబ్దముకన్నా ముందు సూర్య, చంద్ర, ఆకాశములు లేవు? ఏమి లేవు. రూపు, రంగూ, రేఖలను ఛిన్నముగా నుండెను. అందులో దైవేచ్ఛ ఉద్భవించి దాని ద్వార మూడు ధారలు ఒకదాని వెంబడి ఒకటి సృష్టించబడి, సృష్టి రచన చేయుట ప్రారంబించెను. సకల రచన దీని ఆధారమే! ధార అధోముఖమునకు దిగి మండలము ఏర్పాటు చేసెను. ఈ మండలములో సురత్ ప్రవేశించెను. శబ్దముసురత్‌లో కలసి సకల సృష్టికి మూలమాయెను. ప్రపంచములోని ప్రతి పవిత్రగ్రంథములో శబ్దమహిమ గురించి కొనియాడబడినది. ఒకవేళ శబ్దము ప్రకటితము కాని యెడల ప్రపంచమే లేదు. శబ్దము వెలుగు పొందెను. ఆది, అంతము ఒకటే గావున "అనహద్" యని పిలువబడెను. ఈ శబ్దము బ్రహ్మాండమంతయు ధ్వనించుచున్నది. ఇది వినబడనిచోటు లేదు. శరీరములో, నర నరాలలో శబ్దమున్నది. మరియు సృష్టిరచన యొక్కమొత్తం రాగములు ఇందులో ఇమిడియున్నవి. ఇది ఆ పాదమస్తకము నిండియున్నది. మనిషి, బ్రహ్మాండము యొక్క చిన్ని ప్రతి రూపము. దాని స్వరూప, స్వభావములు చిన్నవి. చేపి నీటిధారకు ఎదురు వెళ్ళి, గమ్యస్థానమునకు చేరునట్లు, ఈ శబ్ద ధారకు ఎదురు కేంద్ర బిందువుకు సంబంధమున్నది. ఈ శబ్దధారకు ఆధారము జేసుకొని, మూలము వద్దకు జేరవచ్చును. ఇది తలక్రిందుల మార్గము, నామముచ్చరించిన వారు సుషుమ్న నాడి ద్వార పిండము నుండి బ్రహ్మాండము వరకు వెళ్ళుదురు. మృత్యువు క్రీడను రోజు వీక్షించెదరు. జనన-మరణ బంధనములో చిక్కకుండా ఉండగలరు. బ్రహ్మస్వరూపులగుదురు. ఈ నామము జపమాలగాని, జిహ్వ కదలికగాని. నోటితో ఉచ్చరించు బాహ్య ఉపకరణగాని, లేకుండ ప్రతివ్యక్తి ఉచ్చరించ వచ్చును. కేవలం ఒకే ఒక నిబంధన. అదే తపన, అతనిని కలుసు కునే తపన ఉంటేసరి. ఈ నామముతో మనస్సులోని సంకల్ప వికల్పములు తొలగిపోవును. దీని వలన చిత్తము ఏకాగ్రమగును. ఊర్ధ్వ ముఖమునకు పయనించును, మనస్సును ఆధీన పరచు సాధనము. దీనిలో త్యాగము లేదు. స్వార్థములేదు. సంకీర్ణము కాదు, విశాలముకాదు. దీని వలన శరీరమునకు కించిత్తు బాధగాని, క్షోభగాని కలుగదు. దీనిని స్త్రీ-పురుష భేదము లేకుండా చేయవచ్చును. ప్రారంభమున కొంత ఏకాంతము సత్సంగము, సమయ పాలన

అవసరము, తర్వాత సమస్థితి చేకూరును. తర్వాత తానంతట అదే అలవాటుగా మారును, రాగ సంబంధమేర్పడును. ఏ సమయముగాని ఏ ఆవస్థలోగాని, ఏ పరిస్థితిలోగాని దీని (ధున్) ధ్వని తప్పకుండా ఉంటుంది. కొన్ని రోజుల అభ్యాసము చేసిన జీవికి ఆచరణాత్మకమై విడివడకుండ ఉంటుంది, సహజ సమాధి స్థితి ప్రాప్తిస్తుంది. శబ్దము మరణించదు, ఆత్మ శబ్దధారను పట్టుకొని ఊర్థ్వముఖమున కేంద్రములో కలసి పోవునో, అప్పుడు నిశ్శబ్దస్థితి వచ్చును. అప్పుడు శబ్ద, ఆభ్యాసముగాని, సాధనగాని, అవసరముండదు భవ సాగరము నుండి విముక్తి దొరకును. ఇదియే నామమహిమ. బాహ్యనామము చంచలము, అంతర్నామము స్థిరము. ఈ స్థిరత్వము మెల్లమెల్లగా సురత్-శబ్దము కలయిక యందును. ఈ సురత్ శబ్దమే నిజస్వరూపమును సాక్షాత్కరించును.

# దాత దయాళుడు, నందాభాయిజీకి వ్రాసిన లేఖలు

సెప్టెంబరు 1919

ప్రియమైన నందూ !

నీవు వెళ్ళిన తర్వాత కట్వారాలో రోగులసంఖ్య పెరిగింది. ఒకనాడు దాదాపు చావనున్న ఒక రోగిని మంచముపై వేసి వెళ్ళిరి. దాతాదయ వాడు ఆరోజేలేచి కూర్చున్నాడు. అతడు నాతోనే ఉంటాడట. రోగుల సంఖ్య పెరిగింది. నేను అక్కడి నుండి తిరిగి వచ్చాను, వారి రోగాలు పోవాలి. నేను వైద్యుడనుకాను. పరమార్థము కొరకు వచ్చు వారు బహుతక్కువ. దాని వెల శిరస్సు. దానిని సమర్పించు వారే నాకు ప్రియమైనవారు. ఇతరులకు దూరం. ప్రస్తుతం నీవు ఎలా ఉన్నావు. సాధన, అభ్యాసం ప్రతిదినం జరగాలి. ఈ లేఖ నీకు సుఖసంతోషములు కలుగజేస్తుంది. భగవంతుని గుర్తుకుతెస్తుంది.

ఆత్మార్పణము చేసిన వారే నావారు. నీవు కోరిన కొంత డబ్బు పంపించగలను. అత్యవసర వస్తువులు కొనుగోలుచేయి, తర్వాత పనికివస్తాయి

రాధాస్వామి

'శివ్'

లాహోర్

* * *

28-12-1918

ఠాకూరు నందా సింహజీ !

రాధాస్వామి, లేఖ అందింది. దాని జవాబు

(1) భగవదేచ్ఛచే జరిగేది జరుగనివ్వు. అతని ఇచ్చచే దొరికే వేతనమును పరమార్థములో వినియోగించు.

(2) బావగారితో వేరుపడే అవసరము లేదు. వారునీకు పెద్దవారు.

(3) అహంకారమును దరిజేరనీయకు. ఇదియే పరమార్ధము.
(4) క్రమక్రమముగా సత్పురుషుడు ఆ రాధాస్వామి దయకు పాత్రుడవగు చున్నావు. ఇంకా ఏమికావాలి ?
(5) ఏకాంతము కొరకు అడవికి వెళ్ళాను. ఇప్పుడే వచ్చాను మళ్ళి పోవాలని వుంది.

రాధాస్వామి

శివ్
లాహోర్
28-12-1918

* * *

ప్రియమైన నందూ !

రాధాస్వామి !

నన్ను తలచిన వారినే నేను పిలుస్తుంటాను. సంతోషముతో ఉన్నవారంటే నాకెంతో ఇష్టము పనిచేస్తూ ఉండు తొందరలేదు. సమయము వచ్చినప్పుడు చూడవచ్చు.

అందరికీ రాధాస్వామి

శివ్
లాహోర్

* * *

16 ఆగష్టు 1919

డియర్ నందూ !

రాధాస్వామి !

నీవు, మీరుగా మారావు, భగవదేచ్ఛ, అతని ఆజ్ఞను శిరసావహించు, చూడు ఇంకా నిన్ను ఏమి చేయనున్నాడో. నీ కోరికలను దరిజేరనీయకు సద్గురువు ఇచ్చ ప్రకారము నడచుకో రోజు సాయంత్రము సత్సంగము జరుపు.

రాధాస్వామి

శివ్

29-01-1926,
శివవ్రతలాల్ ధామ్,

ప్రియమైన నందూ!

రాధాస్వామి

సుఖము, శాంతి సంపన్నమగుగాక !
ఎందుకు నిర్వేదము, నీవు భగవంతుని సేవకుడవు. ఆతని ఇష్టమునకు కట్టుబడి వుండుము. కర్తవైనను కట్టుబడక తప్పదు, బాగా విచారించు. ఒక నిర్ణయము నకురా, దాని ప్రకారము నడచుకో !

"సుఖ్ దుఃఖ్ ఏక్ సమాన్, సేవక్ కీయహ పహచాన్।
స్వామి పన్ నహీ హోవె, కర్తా, ధర్తామ్యోం హోయె॥

రాధాస్వామి

శివ్

* * *

12-4-1926

నందూ !

జీవిత ఆంతరార్థము కర్మ, తన కొరకు గాని, ఇతరుల కొరకు గాని, లేదా సృష్టి నియమముల ననుసరించిగాని, మొదటిది పరిమితము. రెండవది అపరిమితము. మూడవది ఈ రెండింటికి అతీతము. ఇదే చమత్కారము. చమత్కారమే జీవితమనబడును.

శివవ్రతలాల్.

* * *

ధామ్,
25-4-1926.

నందూ ! ప్రియమైన నందూ !

రాధాస్వామి,

జీవితాలు పెడత్రోవ బట్టినవి, భ్రష్టు పట్టినవి బాగుపడును. నిర్మూలము కానిది నిర్మాణము జరుగదు. ఏదేని పని చేయాలన్న దానిలో నిమగ్నుడవై పని

చేయు. నేను నిబంధనలకు బద్ధుడను కాను. ఉన్నాసరే, పోయినాసరే. గాలిబుడగ గాలికి పోతుంది. నా కర్తవ్యము పూర్తి అయినది. అనుభవము వల్ల నీకు తెలియును. నేను లేను నీవు లేవు.

రాధాస్వామి

శివవ్రత్ లాల్

*　　　*　　　*

7-10-1926

ప్రియమైన నందూ !

రాధాస్వామి

దేనికి విచారము, దేనికి సుఖ దుఃఖములు. ఈ జగత్తు ద్వంద్వము. ధన-దారిద్రము, సుఖ-దుఃఖములు. ఆరోగ్య, అనారోగ్యము ఒకదాని కొకటి బంధించబడి యున్నవి. వచ్చు వారెల్లరు వెళ్ళుట తధ్యము. విచారమేల? ఏది జరిగినదో అది మంచి, ఏది జరుగునో యది మంచి.

రచనా వ్యాసంగము రుచించుట లేదు. ఒక ప్రక్క అనారోగ్యము మరి యొక ప్రక్క మోతీలాల్ దుఃఖ పరంపర వింటూ మనస్సు నిండినది. ఎవరూ సుఖముగా లేరు. తాను చెయ్యడు చేయనివ్వడు.

దైవేచ్ఛ, జరిగేది జరుగును
లోకం ఒక స్థితిలో ఉండదు, మిగతాదైవేచ్ఛ.

శివ

*　　　*　　　*

బేగంపేట-హైద్రాబాద్,
20-04-1932.

ప్రియ సోదరా !

సద్గురుని సేవలో మూడు సార్లు మాత్రమే వెళ్ళియుంటిని. మొదటి రెండు సార్లు మూడు రోజులుంటిని మూడవసారి ఒక గంట మాత్రమే !

మొదటిసారి వారిచ్చిన ప్రథమ పాఠము

శివవ్రత లాల్ !

తేనే గ్రోలు తుమ్మెదవైయుండు, దుర్గంధపు ఈగవై యుండకు. తుమ్మెద పూలలో దాగియున్న మకరందాన్ని గ్రోలును. దాని సౌందర్యమును, రంగును చెడనీయదు. తన పాదాల ముద్రలను కూడ పూరేకులపై పడనీయదు. దీనికి విరుద్ధముగా దుర్గంధపు ఈగ ఎక్కడికి వెళ్ళిన దుర్గంధమును వ్యాపింపజేయును. తన విషప్రభావమును కలిగించును.

రెండవ నాడు సదాచారము

శివవ్రత లాల్ !

కష్టించి పనిచేయి. వృధాకూర్చోకు. కష్టించే వారికి భగవంతుడు తోడగును. మనసా, వాచా, కర్మచే నీవు చేయు ఏ పనైనను ఇతరుల దుఃఖమునకు హేతువు కాకూడదు.

మూడవ నాటి శిక్ష

శుభసంకల్పము ప్రచారము చేయుము. అందరిమేలు కోరు.

నందూ !

నీవు నాకు ఎంతో సేవ చేసావు. దీనికి బదులుగా ఏమి ఇవ్వను. కేవలము ఈ మూడు ఉపదేశముల నిస్తాను.

(1) సదాచారము
(2) సత్ కర్మ
(3) నిర్మల వాతావరణమునకు దోహదము.

శివ్

# శ్రీ ఖువాదత్త షహన్‌షా ఆలం పీరేముగాం గారి సందేశము

శ్రీవారిని నందుభాయిగారి గురించి తమ అభిప్రాయమును తెలుపమని వేడుకొనగా, నేనేమని తెలుపుదు, వారు (శ్రీ నందుభాయిజీ) ఢిల్లీ, వారణాసి, ...ఖ్యాపపూరు పర్యటనలో నుండగా తమ అనుభవములను నోటిమాటగా చెప్పగా, ఆసంఘటనలను అక్షర రూపములో మీకు పంపిస్తున్నాను అని మూడు సంఘటనలు వ్రాసి పంపిరి,

ఒక సంఘటన :

భాయీజీ స్వయముగా చెప్పినవి వారిమాటలలో— "నేను రాత్రిపూట దాతాకు సేవచేస్తూ కాపలా ఉండెడివాణ్ణి నాకు ఒకరోజు ఒకవ్యక్తి కనిపించెను. ...ంగ ఏమొయని, చేతిలోని కర్ర విసిరితిని. అది గాలిలో తేలిపోయెను. ఈ సంగతి దాతాకు వివరించితిని, ఆవ్యక్తి వచ్చినప్పుడు నాకు చూపించమని పలికెను. ఆరాత్రి ఆవ్యక్తి మరల వచ్చెను. దాతాను లేపి అదిగో ఆ వ్యక్తి అని చూపించితిని. దాతా ఆ వ్యక్తికి నమస్కరించి, ఈ నందూ మొండివాడు మళ్ళి రావలనని కోరెను. ఆ వ్యక్తి వెళ్ళి పోయెను. మరల నాకు కనిపించలేదు. దాతా ఆ వ్యక్తి నుద్దేశించి, పాపం ఈ వ్యక్తి హత్యగావించబడినాడనెను. అది ప్రేతాత్మయని నాకు అంతవరకు తెలియదు".

(మిగతా రెండు సంఘటనలు ఒకటి రేవాన్ సంస్థానము నుండి ఖీరు ఫోటో తెచ్చిన సంఘటన, మరియు రెండవది గంగాజలముతో శ్రీవారికి స్నానము చేయించు సంఘటన, జీవిత సంఘటనలో పేర్కొనబడి యున్నందున వ్రాయబడలేదు. క్షమింప ప్రార్థన.)

నేను ఏదైతే వ్రాశానో అది వారు చెప్పినది. సోదరుడు నందూసింగ్ ప్రేమ, త్యాగ, వైరాగ్యములకు ప్రతిరూపము. అతని గురుభక్తి సాటిలేనిది అందుకే ఆయన ప్రాణము బ్రహ్మరేంద్రము నుండి వెళ్ళిపోయినది.

నీలోని
పీరేముగాం
సంగీత సదనము
న్యూఢిల్లీ.

# నందూభాయిజీ మహరాజ్ ఆనందరావు మహరాజ్ గారికి రాసిన లేఖలు

25-5-1972

నా ప్రియాతి ప్రియమైన సోదరుడు

ఆనందరావు గార్కి

ఈశ్వరేచ్ఛ, మీ ప్రేమ పూరిత లేఖ అందినది. చదివి ప్రేమతో ముగ్ధుడనైతిని, మీకు నాపై ప్రేమ అమితము, మరియు మీపైనాకు సంపూర్ణ విశ్వాసము మీ సాంగత్యము వల్ల సత్సంగీయులకు ప్రేమ, సుఖము, శాంతి ధైర్యము లభించును. ఈ విశ్వాసము చాలా దృఢమైనది. దయతో అప్పుడప్పుడు లేఖలు వ్రాస్తూవుండు, జ్ఞాపకము దృఢమగును. మంచిది. భగవతేచ్ఛ.

సుఖంగా, సుఖంగా, సుఖంగా ఉండు, నా తరపున సోదరుడు నందూభాయికి నమస్కారము.

భగవతేచ్ఛ

నీలోని నీవు

పీరేముగాం

161613

సంగీత సదనం

న్యూఢిల్లీ

* * *

నిజామాబాదు,

5-3-1967.

ప్రియమైన సోదరా ! ఆనందరావుగారూ,

ప్రేమతో రాధాస్వామి ఉత్తరము అందినది. సులీశవ నీమేలు కోరతాను పెన్షన్ తర్వాత కూడ నీకు ఏలాంటి కష్టము కలుగదు. ప్రకృతి నిన్ను స్వయముగా రక్షిస్తుంది విశ్వాసముంచు.

తెలుగు పత్రిక ద్వారా ప్రజాసేవ బాగుగా జరుగుతుంది. ఈ అభిప్రాయమే నీకు తెలిపాను, మరేమిలేదు పలుజూరు భావాలు వ్యాపిస్తాయి.

శివరాత్రికి హన్మకొండ తప్పకుండా వెళ్ళు, నేను రావటములేదు. ...ర్ సింపలని ఉత్తరము వచ్చినది. నేను రాజాలనని వ్రాశాను. ఆనందరావు ...స్తున్నాను. బసంత ఉత్సవములో ఎన్ని సత్సంగాలు జరుగునో చేప్తు చేయగండి ఒక మంచి పుస్తకము రూపమున ప్రచురించాలి.

పదవి విరమణ తర్వాత నీ రోజులు సుఖముగా గడుచును. పరాత్పరుడు అందరిని రక్షిస్తాడు, నిన్నుకూడా ! నిశ్చింతగా ఉండు. మాతృ మూర్తికి నమస్కారము మరియు అందరికి రాధాస్వామి.

మన గ్రామీణ సత్సంగీయులు తెలుగువారు వారి సేవకు తెలుగులో పత్రిక అవసరము, ఆ కార్యము పీది దాతాదయాళుని భావాలు ఆధ్యాత్మిక దర్శనము త్వరగా వ్యాపించాలి. వారి జీవితాలు ఉద్ధరించబడాలి. అందుకు నీ ఆలోచన అభిప్రాయం ముఖ్యము.

అందరికీ రాధాస్వామి.

బూర్గుల సేఠ్‌గారి పిల్లలకు ఆశీర్వాదము.

అందరి శ్రేయస్సుకోరు

నందూభాయి

* * *

నిజామాబాదు,

19-7-1967.

ప్రియ సోదర ఆనందరావుగారు !

ప్రేమతో రాధాస్వామి ! ఉత్తరము అందినది. సుఖీభవ. ప్రియసోదరా ! దాతా అపారదయ మన పనులన్ని సులభముగా జరుగుచున్నవి. దాతా క్రింది తరగతి నుండి మనలకు గొప్ప గౌరవము ప్రసాదించారు. కీర్తి, డబ్బు, పనికి తగ్గ యోగ్యతనిచ్చారు, ఎలా ఆయిన ఋణము తీర్చుకుంటాము. ఋణము తీర్చలేకున్న కృతఘ్నుల మగుదుము. దాతా అమితప్రేమతో సన్నిధి జేర్చుకొని గౌరవమిచ్చాడు కీర్తి, డబ్బు ఇచ్చి యోగ్యులజేశాడు. సమర్థులను చేశాడు.

శరణు జేరిన కాపాడు దాతాయే !

చరణాలను వదలక ప్రేమించుము

దయాళుని దయకు పాత్రుడవు
ఆనందుడా ! ఆనందమయమే జీవితం

నీ శ్రేయస్సుకోరు విశ్వాసపాత్రుడు
నిజామాబాదు. నందూభాయి

* * *

నిజామాబాద్,
15-5-74.

రాధాస్వామి సహాయ్ !

ప్రియమైన సోదరా ఆనందరావు

ప్రేమతో రాధాస్వామి మీ లేఖ తేది 15-5-74 ముట్టినది. అందులో "మనుష్యబనో" పుస్తకము మరియు మహరాజువి రెండు లేఖలు కూడా వున్నవి ఇప్పుడు నా ఆరోగ్యము బాగుగాఉంది. ఆ దేవునికి ఇంకానాతో పనియున్నది కాబోలు. అందుకే అపరేషన్ తర్వాత కూడ దాతా దయాళువు బ్రతికి యుంచాడు. దాతా ఏపని చెప్పిన దానిని నేను ప్రేమతో శిరసావహిస్తాను. ఈ కఠిన అనారోగ్యస్థితిలో శివమంగళ మరియు అతని మాతాజీ బాలా సేవ చేశారు. ఇప్పుడు కూడా చేస్తున్నారు. దాతా వారిని సుఖ సంతోషములతో నుంచుగాక.

ఇకపై సత్సంగము మరియు నామదాన కార్యమునీది. ప్రేమతో చేయండి, దాతా సంరక్షించును. నా కన్నులు తెరపించాడు మరియు పనిచేయు యోగ్యతనిచ్చాడు. ఇది దాతా దయాళుని దయ, ఆశీర్వాదము అందరికి రాధాస్వామి.

శివమంగళ మరియు మాతాజీ మీ అందరికి రాధాస్వామి చెప్పారు. మీరు, మీ పిల్లలతో సహ అందరు సుఖముగా నుందురు. బూరుగు పరి వారమునకు నాపక్షమున రాధాస్వామి.

సత్సంగీయుల చరణాలకు సాదరముగ రాధాస్వామి.

మీ శ్రేయస్సుకోరు సోదరుడు
నందుభాయి

# నందూ భాయి మహరాజ్ లేఖలు

తేది : 8-10-1988

ప్రియమైన సోదరులు జగన్నాథం గారికి

రాధాస్వామి.

మీ ఉత్తరం అందింది. చదువుకుని సంతోషించాను. తరచుగా మీరు జ్ఞాపకానికి వస్తుంటారు మీ తలంపు రాగానే మీ రూపం కనులముందు మెదలుతుంది. ఆనందం కలుగుతుంది. మీరు హుజూర్ దాతాదయాళునికి ప్రియమైన వారు, అందరికీ ప్రియమైనవారవుతారు. మనం ఇద్దరం గురు భాయీలం అంటే ఒకే గురువు శిష్యులం. మన ఇద్దరిలో యీ దాతా దయాళుని రక్తమే ప్రవహిస్తోంది.

మీ మాటలు నాకెంతో సంతోషాన్ని కలిగిస్తాయి. మీరు సత్యప్రియులు. మీ ఆలోచనల్ని గౌరవిస్తాను.

జీవనలక్ష్యం అనుభవాల సంపద కావాలి. సాధనా సంపన్నతనుండి అనుభవ సంపద వస్తుంది. అనుభవం అయి, ఆచరణలో పరివర్తన రానంతవరకు చెప్పటం, వినటం వ్యర్థమే.

సత్‌తో కలిగే సంబంధం, సంపర్కమే సత్సంగం జీవనం వల్ల లాభం పొందాలి. మీ పిల్లలంతా భగవత్స్వరూపాలే. నడయాడే మూర్తులే. పవిత్ర శుద్ధ ఆత్మలే. వీరి సాంగత్యంలో సత్ జ్ఞానం ప్రాప్తిస్తుంది. గుప్త భావాలు ప్రకటమవుతాయి. వాస్తవానికి మీ ఇల్లు ఒక సత్సంగ భవనం. మన దృష్టికోణాన్ని సరిచేసుకోవటమే సత్సంగ ఉద్దేశ్యం. భగవంతుని అందరిలోనూ చూడగలగాలి. ఈ జగత్తు ఆ సర్వాధారుని స్వరూపమే.

ఆదర్శ దైవాన్ని లేదా ఇష్టదైవాన్ని పదేపదే చింతన చేయటమే స్మరణ. స్మరణ ఉన్నచోట ధ్యానం కుదిరి తీరుతుంది. నామం జపించటం వలన ఆ నామధారుడు ప్రకటమవుతాడు. నామధారి దర్శనం, ధ్యానాలవలన ఆయన గుణాలు మన హృదయంలో, మస్తిష్కంలో, మనస్సులో నిండిపోతాయి. జీవన గతినే మారుస్తాయి. ఇవి స్మరణ, ధ్యానం, భజనల ఫలితం. దీని ద్వారానే ఇష్ట దైవాన్ని పొందగల్గుతాం.

మూలాధారం నుండి శివనేత్రం వరకు అంటే భ్రూమధ్యం వరకు ఉన్న స్థానాల్ని మాయాదేశం అంటాయి. సహస్రదళ కమలం నుండి భంవర్‌గుఫా

వరకు ఉన్నది కాలునిదేశం. సత్ లోకం నుండి రాధాస్వామి ధామం లేదా కృపద స్థానం వరకున్నది దయాళ్ దేశం.

మాయాదేశంలో, కాలుని దేశంలో పరివర్తన జరుగుతుంటుంది. ఇక్కడ శాంతి, సంతోషాలు ఉండవు. కేవలం దయాళ్ దేశంతో మాత్రమే శాంతి, ఆనందాలు ఉన్నాయి. దయాళ్‌దేశం అపరిమిత ఆనంద భాండాగారం.

స్మరణ, ధ్యానాలు ఏకమైనపుడు భజన జరుగుతుంది. అప్పుడే శాంతి, ఆనందాలు సంప్రాప్తిస్తాయి. చిత్తవృత్తుల నిరోధమే యోగము. యోగం వల్ల చిత్తవృత్తుల ఉధృతం తగ్గుతుంది. స్మరణ స్థూలరూపంతో నాలుకతో కలుగుతుంది. సూక్ష్మరూపంలో మనసుతో జరుగుతుంది. అలాగే ధ్యానం, భజనలు కూడా! వీటివలన కనులు, చెవులు, నాలుకలపై అదుపు సాధించవచ్చు. చిత్తవృత్తుల ఏకాగ్రత మనసును బలవంతమైన దానినిగా నిస్తుంది. వృత్తులు చెల్లా చెదరైతే, చంచలమైతే అది బలహీనతా సూచక మవుతుంది.

కలియుగం ధర్మం ఏమిటంటే నామమే ఏకైక మార్గం. అది గురువు నుండి లభిస్తుంది. కానీ పుస్తకాలవల్లకాదు. సత్యమైన గురువువలన జీవనం సార్థక మవుతుంది. నామ ధనాన్ని సముపార్జించిన అనుభవజ్ఞుడైన గురువునుండి నామాన్ని పొందితే తప్పకుండా లాభం కలుగుతుంది.

అనహద ధ్వని అంతరంలో ధ్వనిస్తూనే ఉంటుంది. నామం సత్ లోకంలో నివాసముంటుంది.

"నామ్ రహే చౌథేపద్ మాంహి ।
యహ ఢూంఢే తిర్‌లోకీ మాహి ॥"

అని స్వామీజీ మహారాజ్ వాణి. అసలైన నామము నాల్గవ పదములో, సత్ స్థానములో ఉంటుంది. రాధాస్వామి శబ్ద ధ్వనిని ప్రతి అభ్యాసి అభ్యాస సమయంలో వింటూ ఉంటాడు. దీని శ్రవణం వలన అపూర్వమైన తన్మయత్వం కలుగుతుంది.

అనహద ధ్వని నీ అంతరంలో సదా అవుతూనే ఉంటుంది. ఆ ధ్వనే భగవంతుని నిజనామం. పిల్లలు సజీవ పుస్తకాలు. వీరినుండి పాఠాలు నేర్చుకో.

ఇదొక సజీవ పాఠశాల. విశేష అనుభవదృష్టి గలవాళ్లు లాభపడతారు. ఇతరులు వీరిని కష్టదాయకులుగా భావిస్తారు.

స్మరణ, ధ్యానం, భజన ఈ మూటినీ సాధించుకుంటే పూర్ణత్వం ప్రాప్తిస్తుంది. ఈ మూడింటి సమ్మేళనం ఇష్టదైవ సేవనం. బహిర్ముఖంగా ఉన్నప్పుడు నాలుక పలుకుతుంది, కన్ను చూస్తుంది, చెవి వింటుంది. ఈ మూడింటివలన మనసు చంచలం అవుతుంది. అందుకే వీటిని మూసివేయాలి. అప్పుడు మనసు అంతర్ముఖమై చంచలత్వం తగ్గుతుంది. వీటివల్ల బయటి పనులు జరుగుతాయి. అంతరంలోనూ జరుగుతాయి.

నామం యొక్క ధ్వని నిరంతరం మస్తిష్కంలో ధ్వనిస్తునే వుంటుంది. దీనిని అనహదరాగం, ఉద్గీతం, ప్రణవం అంటారు ఏదైనా వినిపిస్తుంటుందో దాని పేరు శ్రుతి. ఋషులు, మునులు సమాధి సమయంలో తమ మనస్సుతో ఆ ధ్వనిని వినేవారు. నీవు కూడా ప్రయత్నించు. దానిని తప్పక వినగలుగుతావు. ఇదేమీ కఠినమైన విషయం కాదు.

సాధనా సమయంలో ప్రతి స్థానంలోనూ వేర్వేరు శబ్దాలు వినిపిస్తాయి. స్థూల, సూక్ష్మ కారణ దేహాలలో శబ్ద శ్రవణాల్లో పరివర్తన జరుగుతుంది. ఒక్కో స్థానంలో ఒక్కోరకమైన ధ్వని వినిపిస్తుంటుంది. శబ్దం ధ్వనించినచోట ప్రకాశం కూడా ఉద్భవిస్తుంది. సూక్ష్మశరీరంవద్ద వినిపించే శబ్ద ధ్వని ఒకటైతే కారణ దేహస్థానంవద్ద వినిపించే ధ్వని మరొకటిగా వుంటుంది.

శబ్దానికి, ప్రకాశానికి సురత్‌ను నిలబెట్టగల స్వాభావిక గుణం ఉంది అభ్యాసి శబ్దాన్ని వింటూ తన్మయమవుతాడు. సమాధి స్థితి అంటే సమత స్థితిలో సమతా దశలోకి వెళ్ళిపోతాడు. సమతలో ఉన్నందుననే ఆనందం, సంతోషం లభిస్తాయి.

అంతర్యపు ధ్వని లేదా శబ్దంనే నామం అంటారు. అభ్యాసి దానిని వింటాడు. తన మస్తిష్కంలో ఎప్పుడు కోరితే అప్పుడు వింటాడు. నాలుకతో పలుకుతున్న నామం వర్ణనాత్మక నామం. కబీర్‌సాహెబ్, నానక్‌సాహెబ్, రాధాస్వామి ధ్వన్యాత్మక నామస్మరణ అంతరంలో జరగాలని ఉపదేశించారు అంతర ధ్వనిని విన్నవారు తమ జన్మను ధన్యం చేసుకుంటారు.

విశ్వాసం వలన కార్యసాఫల్యత చేకూరుతుంది. ఆశ, విశ్వాసం వుండాలి. లేకుంటే నిరాశకు లోనవుతారు. ఏ పనైనా దృఢవిశ్వాసం వల్లనే జరుగుతుంది. విశ్వాసం ఫలదాయకం.

రాధాస్వామి ధ్వనే అసలైన వస్తువనే సత్యాన్ని దాతాదయాళ్ చెప్పారు. గురువునుండి నామం లభిస్తుంది. గురువు రాధాస్వామి నాదాన్ని, నామాన్ని ధానమిస్తాడు. రాధాస్వామి నామం యొక్క శ్రవణం మననం, నిధ్యాసనం జరగాలి. రాధాస్వామి నామమే స్వాశబ్దము. అంతరధ్వని. యోగం, జపం, తపం, పూజా, వ్రతం, ఉపవాసం మొదలైనవన్నీ ఈ సమవృత్తిని ప్రాప్తించుకొనడానికే! మమత పోతుంది. మమత ఉండనపుడు అన్ని బంధనాలు విడిపోతాయి. దీని పేరే ముక్తి. సహజయోగపు సమదశ.

గురునామమంటే జ్ఞానం. గురువు వినా జ్ఞానం, భక్తి ప్రాప్తించవు. మనిషి భ్రమలలో చిక్కుకుని కాలచక్రంలో కర్మల ఊయల్లో కిందికి మీదికి ఊగుతున్నాడు. ఇలాగే జీవితమంతా గడిచిపోతుంది. అంతరాన ఎప్పుడైతే సద్గురు దర్శనం కలుగుతుందో జనన మరణాల చక్రం దూరమై ముక్తి ప్రాప్తిస్తుంది.

మనసులో అద్వితీయమైన శక్తి ఉంది. గురు శరణాగతులయ్యాక ఉపాసన భక్తిలవల్ల, సత్సంగంవల్ల మనోవృత్తులు సమస్థితికి వస్తాయి. గురువు రేడియేషన్ తీసుకుని, అంతరంలో సాధనా సంపత్తిని కూర్చుకుని, తన నిజ స్వరూప జ్ఞానం ప్రాప్తించుకుని దానిలో ఏకమవుతుంది. గురువు శిష్యుడు ఒక్కరైపోతారు ఇద్దరిలో భేదం ఉండదు. నామభక్తి వలన పృథ్వి, జలం, అగ్ని, వాయు, ఆకాశాల స్థూలస్థానం నుండి దాటుకుని శబ్దస్పర్శ రూప రస గంధాల సూక్ష్మ స్థానాలు దర్శిస్తూ మాయ, కాలచక్రాలనుండి పైకి చేరుకుని నిజస్థితిలో ప్రకాశ, శబ్దముల భాండాగారంలో స్థితమవుతాయి. ఆ తరువాత మోక్షప్రాప్తి కలుగుతుంది.

దయాలదేశం అంతా శబ్ద ప్రకాశమయం. గురు చరణాలు, రూపం ప్రకాశమే.

మీరు సదా సత్ లోకంలో సంతోషంగా గడపాలి. సత్సంగం జరిగేటపుడు సురత్ నివాసం సత్ స్థానంలోనే వుండాలి. వచనాలు ప్రవచించేటప్పుడు

ఉదయం, సాయంకాలం త్రికుటిపై సాధన చెయ్యి. ప్రకాశం, [illegible] కనిపిస్తుంది. సాధన విడవకుండా, క్రమం తప్పకుండా చేయాలి. [illegible] ఆదేశం. మనసుపెట్టి పనిచేస్తే శరీరం ఆధీనంలో ఉంటుంది. [illegible] మనసులో ఉద్భవించవు.

స్మరణ ధ్యానం భజన తప్పనిసరిగా జరగాలి. మనసులో సద్గురువును ధారణ చేయటమే శరణం. వీనిసాయం తీసుకోవాలి. రక్షణ లభిస్తుంది.

అందరికీ రాధాస్వామి.

నీ శుభచింతకుడు
నందూభాయి
నిజామాబాద్.
15-1-74

---

ఆప్‌కే అర్పన్ హై యహ మేరా, నహి తన్ ఆప్‌కా
లేలో చరణోంమే లగాలో, మేరా హైమన్ ఆప్‌కా

మేరాతో కుచ్‌భీ నహీహై, జిస్‌పె మై వఖ్‌తాకరుం
ఆప్‌హీకా తన్ హై మన్ హై, ఔర్ హైధన్ ఆప్‌కా

మన్‌కీ చంచలతాసే క్యోంహో దుఖ్ జో యహ మేరానహీ
జోగ్ జుక్తి ఆప్‌కీ హై ఔర్ హైసాధన్ ఆప్‌కా

భూల్‌థీ మైన్ జో సమ్‌ఝూ - మేరే హీహై దేహమన్
అబ్‌తో యహ సర్ ఝుక్‌రహాహై ఔర్ చరణ్ హై ఆప్‌కా

రాధాస్వామి మౌజ్‌కీ అబ్‌తక్ న ఆయా థీ సమఝ్
స్వామీపన్ హై ఆప్‌కా ఔర్ దాస్‌పన్ హై ఆప్‌కా.

నిజామాబాదు,
24-2-1964

ప్రియమైన సోదరా ! కైలాష్ !

సుఖీభవ !

ఆశయాని విశ్వసించు, నీదు కార్యము సఫలమగును, ఆశయే (జీవితము నకు) ఆధారము నమ్ము యిది గురునివాక్యము.

చింతమాని జీవించు, సత్‌నామ కార్యము సాధించు, సాహసముతో ముందు నడువుము, ఆలోచనయే కర్మకు మూలము.

కష్టించుటయే నిజ జీవితము, మతియేగతికి మూలము. పనులయందు మనస్సు నిలుపు, ఇదియే జీవిత విధానము.

దినం దినం సాగు ముందుకు, మెట్లు మెట్లుగా అందలం.

కష్టకాలమందు వెరవకు, సత్‌గురుని మరవకు.

రాధాస్వామి నామమే ! రక్షించు రక్షాకవచమై కైలాసమే నీనివాసము, దృష్టియందుంచు సదా.

* * *

నిజామాబాదు
18-01-1973

ప్రియమైన కైలాష్ !

చంచలత్వము వీడనాడి, స్మరించు గురుని నిత్యము ।
శుద్ధ సంకల్పముంచి, నిలుపు గురుని ధ్యానము ॥

ప్రకాశమందున సురతి నిల్పి, శబ్దమందున చిత్తము।
భ్రమలు తొలగించి నీలో, గురుని సేయు గానము ॥

భక్తియందున త్యాగము, నిజశ్రద్ధతో ఉంచి మూలము ।
చిత్తమందున రాధాస్వామి, క్లేశముల కిది దూరము ॥

నిర్విచారమగు జీవిత, జీవితానికి సంతసం ।
దృఢ చిత్తమగు జీవితం, సుఖమున కది మూలము ॥

వదలి వేయు విచారము, పుంచు దాతాపై విశ్వాసము ।
నిండి యున్నాడు జగతిలో, లీలగా అవలీలగా ॥

శుద్ధిమగు సంకల్పము, మదిలో ఇంద్రియ నిగ్రహం ।
నిత్య నూతన జీవనంబగు, రాధాస్వామి నామము ॥

అందరి సేవలో పదే పదే రాధాస్వామి

నందూ

నిజామాబాదు.

* * *

ప్రియమైన సోదరా ! మల్లేశం !

రాధాస్వామి !

లేఖ అందినది సుఖీభవ, పరీక్షలు వ్రాయదలచిన వ్రాయి శ్రద్ధతో చదువు. తప్పకుండ విజయము పొందుదువు. నేటి కాలము ప్రగతి కాలము ప్రతి జీవి ఉన్నతి పొందాలి ఆధ్యాత్మికోన్నతిలో పాటు భౌతికోన్నతి అవసరము. జీవిత లో అవసరాలు పూర్తి కావాలి. విషయము ఆధ్యాత్మికము గాని, శారీరకముగాని దాని పెంపుకు శ్రద్ధ–ఏకాగ్రత అవసరము. మనస్సు అర్పించిన వారు విజయము పొందుదురు, కర్మ–యోగముగాని, జ్ఞాన యోగముగాని, ధ్యాన యోగంగాని శ్రద్ధ, నిశ్చలత అవసరము. శ్రమించు అభివృద్ధి గాంచు సుఖ పడుదువు.

నందూ

నిజామాబాదు.

* * *

ప్రియమైన సోదరా ! మల్లేశం !

నీ ఉత్తరము ముట్టినది. సుఖీభవ నీకు మాటిచ్చాను కరీంనగరు నుండి తిరిగి వచ్చునప్పుడు వస్తానని. మనస్సులో స్థిర పరచుకున్నాను. అందుకే ఒక రోజు అక్కడే ఉన్నాను, కాని తోలుకొని వచ్చువారు ఎవ్వరు లేకుండిరి. భగవతేచ్చ. అందుకే కాబోలు కరీంనగరు నుండి ఏమోటరులో నైతే ప్రయాణము చేస్తున్నామో, అది పూడూరుకు వచ్చి ఆగిపోయినది. ఆలోచన ప్రభావము క్రియారూపము దాలుస్తుంది, నీవు నన్ను ప్రేమతో చూస్తావు. నేను కూడా మనస్పూర్తిగా ప్రేమిస్తున్నాను.

అందరు సుఖముగా ఉందురుగాక !

నందూ

---

ఘట్ కా ఘర్ సూనా పడాహై - ఇస్‌మె ఆప్ ఆజాయియే
దాస్‌హూఁ సేవక్ హూఁ సచ్చా - అబ్‌తో ఆప్ అప్‌నాయియే

కామ్‌కా మద్‌మోహకా మాయాకా కూఢా హఁగయా
శుద్ధ నిర్మల్ ఔర్ సుధరీ, కోఠరీమే ఆయియే

ఘట్ కా ఘర్ మేరాబనే - మందిర్ సుహనా అద్భుతి
మూరతీ ఆకార్ బిరాజే - అపనీ ఛబి దిఖ్‌లాయియే

మై తుమ్హారా తుమ్‌హో మేరే, యహ సమఝ్‌మే ఆగయా
భర్మ ఔర్ అజ్ఞాన్ మాయా మోహకా మిటావాయియే

ఆరతీ సాజూఁ జలావూఁ, జ్యోతి భక్తి ప్రేమ్‌కీ
రాధాస్వామి నాఁద్ ఘంటా, శంఖ్ కా సునో వాయియే ॥

సురత్‌ని త్రికుటిలో వుంచాలి. క్రమం తప్పక సత్సంగ మహాను [illegible] అందరికీ చెప్పాలి. ప్రేమ పత్రి, ప్రేమ బాణీలను పఠించాలి.

దీనులకు, ఆర్తులకు సహాయం అందించాలి. దైవేచ్ఛకు భారం గడిపి నిశ్చింతగా వుండాలి. గురువు శిక్షణల్ని ప్రచారం చేయాలి.

గురుపీఠం అధిష్ఠించటం ఒక బంధనం అనిపిస్తుంది నాకు. ఎందుకంటే దీనివల్ల అహంకారం, స్వార్థం పెరిగే అవకాశం ఉంది. దైవం ఏపని చేసినా అది మనమంచికే అని భావించాలి.

నామం జపిస్తూ ప్రేమ పంచుకుంటే సంతోషంగా ఉంటావు. భక్తుల చరిత్రలు చదివితే కళ్ళు చెమ్మగిల్లుతాయి. నమ్రత, దీనత అందరికీ అలవడాలి.

ధ్యానంలో మూర్తి దర్శనం, ప్రకాశ దర్శనం కలగటం ఎంతో మంచిది.

మీరు నా గురు సోదరులు. ఏది కావాలన్నా నన్నడగండి. హన్మకొండలో సంశయ నివారణ చేస్తాను.

దైవేచ్ఛవలన, దాతాదయాళుని దయవలన నాకు ఆయన శరణంలో వుండి సేవించే భాగ్యం కలిగింది. ఆయన లీల అగమం, అపారం.

పెన్షన్ అయిందన్నారు. ఇదీ మంచికే. ఇక మీ బాధ్యతలు తీరిపోయాయి. సమయమంతా భగవన్నామ స్మరణకే వినియోగించండి. శారీరక దుఃఖం ఉంటే మనసు బాధ మరింత అధికం అనిపిస్తుంది. వృద్ధాప్యంలో మనస్సు, శరీరం బలహీనమవుతాయి. వీటి ఆకర్షణనుండి విడివడి ఊర్ధ్వముఖిపై [illegible] ఉంటే మానసిక బాధలు వేధించవు.

మనసుపై అధికారం సాధిస్తే మోక్షప్రాప్తి సులభం. మనసు ఒక్కటి వశంలోకి వస్తే అన్నీ అశపడతాయి. మనసు ఒక గుర్రం. దానిపై స్వారి చేసి ధ్రువపద ధామానికి చేరుకోవచ్చు. మనసును సదా సంతోషంగా ఉంచాలి. దీనివలన జీవనం ఆనందంగా గడుస్తుంది.

మనసు అదుపులోకి రావాలంటే 'అమన్' "మనసు ఉండని స్థితి" రావాలి. మనసు మనసు లేనిదిగా అమన్ అయినపుడు అది [illegible]

అవుతుంది. అపుడు దాని పని సహజ ప్రాకృతిక పద్ధతిలో పుడుతుంది. ఇక దానికి బంధనం, మోక్షముల ప్రశ్నే ఉదయించదు. స్వార్థంవల్ల బంధనాలు ఏర్పడుతాయి. 'మనోరహితంగా' 'అమన్' అవటం అభ్యాసఫలం. రాధాస్వామి ధామానికి మార్గం.

దాసు

నందూసింగ్

8-10-1956

* * *

ప్రియమైన సోదరుడు అమృతరావుకి

రాధాస్వామి

ఆనందంగా ఉండు. సంతోషంగా ఉంటూ నీ కర్తవ్యం నిర్వహించు. గురునామాన్ని స్మరించు. నామాన్ని మర్చిపోవద్దని నా సలహా అన్ని సంతోషాలూ నామంలోనే దాగి ఉన్నాయి. వీలు చిక్కినప్పుడల్లా స్వరూప దర్శనం చేసుకో. రాధాస్వామి నామం స్మరించు. సత్‌లోక నివాసివి అయితీరుతావు

13-10-63

నామస్మరణకు నీకిప్పుడు సమయం లభించింది. పనిచేస్తూ నిష్కామివి కావడానికి సమయం దొరికింది. మనసు లగ్నంచేసి పనిచేయి. ఇంద్రియాల్ని వశంలో ఉంచుకో. సురత్‌ని గురుచరణాల్లో ఉంచి ధ్యానించు. రాధాస్వామి నామామృత పానం చేయి. జీవితాంతం ఏదో ఒక పనిలో నిమగ్నమై ఆనందంగా ఉండు. నిజమైన మనిషిని కావాలనుకుంటే రాధాస్వామిని స్మరించు.

శుభచింతకుడు

నందూభాయీ

* * *

నిజామాబాద్

19-10-64

ప్రియమైన సోదరుడు కమల్‌సింగ్‌కి

రాధాస్వామి

18-10-54 నాటి నీ ఉత్తరం అందింది. మనస్ఫూర్తిగా [illegible] మనోవాక్కాయ కర్మలతో శుద్ధిగా ఉండు. హుజూర్ దయవల్ల ఉన్నతి [illegible]తుంది.

సంతుల మార్గం ప్రేమ, కర్మలమార్గం. కర్మచేసేవారే సాఫల్యం పొందుతారు. పనులనుండి పారిపోయే వారికి ఏమీ లభించదు.

మనస్ఫూర్తిగా అభ్యాసంచేయి. మనసుపెట్టి పనిచేయి సఫలత ప్రాప్తిస్తుంది. జీవనం కూడా సఫలమవుతుంది. నీవు తరించడమేగాక లక్షలాది మంది తరించడానికి యత్నిస్తావు.

ఆనందంగా ఉండు. అందరికీ రాధాస్వామి తెలుపగలవు.

*　　　*　　　*

నిజామాబాద్
20-2-60

రాధాస్వామి

ఆనందంగా ఉండు. రాత్రింబవళ్లు పరమాత్మని ధ్యానించు. రాధాస్వామి నామం జపించు. దుఃఖాన్నీ, బాధనూ సహించు. భగవంతునితో నీకు సంబంధం ఎల్లవేళలా ఉంటుంది. ఆయన్ని ఎప్పుడూ మరువవద్దు. ఆపదలు నీతలపై కుప్పకూలినా చలించవద్దు. నీపట్ల నాకు సానుభూతి ఉంది. నేను నీ సత్యమైన హితకారిని అని తెలుసుకో. నిన్ను నేను విడిచిపెట్టను. ధృవపద ధామానికి చేర్చితీరుతాను. రాధాస్వామి నామం జపించు, విశ్వసించు. నీ పనులు వాటంతటవే పూర్తవుతాయి. నిన్ను పుట్టించిన పరమాత్ముడు సర్వవేళలా నిన్ను కనిపెడుతుంటాడు.

సోదరా కమల్‌సింగ్ ! నేను నీవాడిని. నీవు నావాడివి. ఎవరిచేయి నేను పట్టుకున్నా గమ్యానికి, ధృవపదం వరకు చేరుస్తాను. తెలుసుకో. దుఃఖం, బాధలు' కష్టాలు, చింతలు, చికాకులు ఆందోళనలు మేఘాల ఛాయలు లాంటివి. గాబరా పడకు. మబ్బులు వస్తాయి పోతాయి. ధైర్యం వహించు. మంచి సమయం వస్తుంది. నీవు నిర్భయంగా ఉండు. పనిదొంగలా మారకుండా కష్టించి పనిచేయి.

నీవు రాజపుత్రునివి. రాజపుత్రుడు మృత్యువుకు కూడా భయపడడు. నేను నీకు తోడుగా నిలుస్తాను. జ్ఞాపకం ఉంచుకో నీకు రక్షణ లభిస్తుంది. సంతోషంగా, నిశ్చింతగా వుండు. కష్టించి పనిచేసేవాళ్ళకు తిండీ, బట్టలకు లోటుండదు. శ్రమించడం మానవద్దు. సద్గురువు సంభాళిస్తాడు.

ఎప్పుడైనా చింత పీడిస్తే గురువును స్మరించు, ధ్యానించు. గురువు రక్షణ నిస్తాడు. నీ మనసులో వున్న నన్ను అన్వేషించు నీకు తోడునీడగా నేను నిలుస్తాను. రాధాస్వామి నామంపై విశ్వాసం ఉంచు. ఉదయం సాయంత్రం నామస్మరణ మర్చిపోకూడదు.

—నందూభాయి
22-2-60

* * *

16-1-74

ప్రియమైన సోదరులు లక్ష్మీకాంతం

రాధాస్వామి

నీ ఉత్తరం అందింది. సంతోషమనిపించింది.

సత్సంగి పాతవాడైనా కొత్తవాడైనా మనసు నిమగ్నంచేసి ఉదయం, సాయంత్రం అభ్యాసంచేస్తే తప్పకుండా లాభం కలుగుతుంది.

ఇక బ్రహ్మచర్యాన్ని పాటించు. ఆరోగ్యం బావుంటుంది. సత్సంగం, అభ్యాసం మనస్ఫూర్తిగా చేయగలుగుతావు. అభ్యాస సాధనకోసం వీర్యరక్షణ అవసరం. ఈ నియమ పాలనచేసే వారి సాధన ఫలిస్తుంది.

మనసుపెట్టి, నిజాయితీగా పనిచేయి. సర్వేశ్వరుడే నిన్ను రక్షిస్తాడు. ఉన్నతి లభిస్తుంది. గురువు నీతోనేవుండి నిన్ను రక్షిస్తాడు. సద్గురు నామమే సత్యమైన జ్ఞానం. ఎముకలు, చర్మం గురువుకాదు. సత్యమైన జ్ఞానమే గురువు.

# ప్రసాదరూపం

శ॥ నందూ శిష్ కా ధ్యాన్‌కర్, భయ సుఖ్ మంగళ్ కీ ఖాన్।
ఆనంద్ సే రాధాస్వామి నామ్ సుమిరన్. పావే భక్తి, యుక్తికాదాన్.

జ్ఞాన్, ధ్యాన్ అవుర్ యోగ్ సబ్ గురు సేవా సమ్ నహీం।
భక్తి, ముక్తి పరమ్ పద్ సబ్ గురు సేవా మాహీం॥

గురుదేవుడు ప్రేమకు మూలధనము, సేవామూర్తి శబ్దము మరియు ప్రకాశములో స్థిరనివాసి, మానవ రూపములో గోవిందుని ప్రత్యక్షరూపము. దీనులను దుఃఖితులను ఉద్ధరించుటకు వెలసిన దివ్యమూర్తి.

సంత్ మార్గమును గమ్యము వైపుకు తీసుకెళ్ళినవాడు సంత్ కబీరు. గురునానక్ మరియు ఇతర సంతులు. స్వామి శివదయాళ్ సింహ కాలములో "రాధాస్వామి" మార్గము కీర్తి గడించినది. మరియు ప్రచారము పొందినది. తరువాత రాయ్‌సాలిగ్రాం మహరాజు ప్రపంచ ఖ్యాతి తెచ్చిరి. వారి శిష్యులు మహర్షి దాతాదయాళ్ శివవ్రతలాల్‌జీ మహరాజ్ వేలాది పుస్తకములు వ్రాసి శాస్త్రీయ పద్ధతిలో సనాతన ధర్మమని నిరూపించిరి

శ॥ రామ్‌కృష్ణ అవుర్ బుద్ధ్ వివేకి అవుర్ సకల్ అవతారా।
రాధాస్వామి రూప్‌మే సబ్‌కో సమ్‌జో యహి సారేకాసారా॥

నానక్ అవుర్ కబీర్‌కీ బానీ వివిధ్ అనేక్ సునాయా।
యహి ఆలాప్ అబ్ నయే ఢంగ్‌మే రాధాస్వామినే గాయా॥

వారి ప్రియశిష్యులు దయాళ్ స్వరూపులు నందూభాయిజీ మహరాజు, రాయ్‌సాహెబ్ సాలిగ్రామ్ మహరాజ్, స్వామీజీ మహరాజుకు సేవచేసినట్లుగా, సేవచేయుటయేగాక, వారి సాహిత్యము, రాధాస్వామి, ధామ్‌నిర్మాణము తెలంగాణాలో సంత్ మత ప్రచారము బహుళముగా గావించిరి.

వారి సేవయే కాకుండా వారిని దర్శించు ప్రతివారిపట్ల వారు చూపు ప్రేమకు మా జీవిత గమనమే ప్రత్యక్ష నిదర్శనము.

క్రీ॥ శ॥ 1958 సం॥ నాటి మాట. నేను నా కుటుంబసమేతంగా వారి దర్శనార్థము వెళ్ళితిని రాత్రికి వారింటిలోనే బస ఏర్పాటు చేసిరి. మేము భోజనముచేసి విశ్రాంతికై పైన గదిలోనికి వెళ్ళితిమి. వరండాలో విడిచిన మా చెప్పుల జతలన్ని, తమ చేతులతో స్వయముగా పైకి తీసుకొని వచ్చిరి. మేము ఇది చూచి సిగ్గుపడి "తండ్రీ! ఇది ఏమిటి?" యని అంటిమి. వారు ప్రేమతో తండ్రి యని మీరు నన్ను భావించినపుడు, తండ్రి పిల్లలకు సేవచేయుట ధర్మమే కదా యని బదులిచ్చిరి.

ఈ ఆచరణ మనకు ఆదర్శము. గురు శిష్యుల భావన కతీతము, ఆత్మీయత యనే భూమిపై నిలిపి, తండ్రి, కొడుకుల సంబంధము ఆత్మ సంబంధమని నిరూపించుచున్నది. సంత్ పురుషుల జీవన సరళి శరణు జేరిన, దీనుల దుఃఖితుల జీవితము నుద్ధరించి లోకకళ్యాణము చేకూర్చును.

శ॥ మేరాస్వామి పతిత్ ఉద్ధారణ్ పతిత్ హేత్ జగ్ ఆయా।
పతిత్‌కో అపనే చరన్ లగాయా పతిత్ సుధార్ కరాయా॥

ధోభీ ఘాట్ హై, గురు, సత్ సంగత్‌యె లే కపడే ఆవే।
సాబున్, గురుకే, ప్రేమకా, పాకర్, సో వుజలే, బన్‌జావే॥

శ్రీవారు సంత్ సత్సంగీయుల మొరాలకించి, ఎన్నియో మైళ్ళ కాలినడక వెళ్ళి సత్సంగము జరుపువారు. ఈనాటివలె ఆనాడు ప్రయాణ సౌకర్యము లేకుండెను. ప్రతి అనంత చతుర్దశికి కాలిబాటన మెదకు జిల్లాలోని రేగోడు గ్రామమునకు శ్రీ కల్లేటి మల్లయ్యగారింటికి సత్సంగ నిమిత్తము వెళ్లుచుండిరి. వారు హన్మకొండ సత్సంగమునకు వెళ్లేవారు, ఎప్పుడైనా బస్సు కిరాయ ఇవ్వబోగా, "ఏమయ్యా! నేను హరిదాసునా? హరికథ చెప్పుటకు వచ్చానా?" అని మందలించేవారు.

ఒకసారి శ్రీవారికి కూతురు కుమారీజీకి, నా తల్లిగారు ఒక చీర బహూకరించిరి. ఆ సమయములో శ్రీవారింటిలో లేకుండిరి. మొదట కుమారీజీ నిరాకరించిరి. చివర ప్రార్థించగా, ప్రార్థించగా ఒప్పుకొని స్వీకరించిరి. ఒక మాసం

తర్వాత వారి దర్శనార్థము మరల నేను వెళ్ళితిని. భాయిజీ మహరాజ్ ప్రేమతో తమ జీవన వృత్తాంతము వివరించుచు, దాతా దయాళ్ దయ నుల్లేఖించుచు, మీ తల్లిగారికి నా తరఫున బహూకరించమని మేమిచ్చిన చీరెను తిరిగి ఇచ్చివేసిరి. 'నా జీవితాన్ని, ఈ విధముగా నిష్కల్మశముగా ఉండనీయండి' అంటూ ప్రేమతో తల నిమిరి సముదాయించిరి.

వారి దర్శనార్థము ఎప్పుడు వెళ్లినా తమ చేతులమీదుగా సేవలు చేసేవారు, స్నానానికి సబ్బు, తువ్వాలు అందించేవారు. భోజనము చేయునపుడు విసన కర్రతో విసరేవారు. ఇంటిలో సేవకులున్నను, స్వయముగానే సేవ చేయువారు. వారి ప్రేమ, సేవాభావము వారి ప్రత్యక్ష జీవన దర్పణము. వారు వెలిగించిన ఆత్మ బంధుత్వ ప్రేమ జ్యోతి మనకు ముందు మార్గము జూపును. ఈ నిస్వార్థ సేవాభావము మరియు ప్రేమ, పవిత్ర ఆచరణ, వారొసగిన ప్రసాదరూపములో శ్రీశ్రీ శివమంగళ్‌సింహ రూపములో దొరకుచున్నది.

శ॥ నందూ, శివ్‌కా ధ్యాన్‌కర్ భయె సుఖ్ మంగళ్‌కీ ఖాన్।
అబ్ ప్రకట్ భయె శివమంగళ్ రూప్‌మే, కరేఁ దుఃఖీ జీవ్‌కా కళ్యాణ్॥

-: రాధాస్వామి :-

-కైలాసపతి శ్రీవాత్సవ

నమో సద్గురుం సచ్చిదానంద రూపం
నమో అద్భుతం అద్వితీయం అనూపం
నహీఁ రూప్ కోయీ హై సబ్ రూప్ తేరే
తెరే సబ్‌హీ పర్‌జా హై ఔర్ భూప్ తేరే
ధరాసంత్ అవతార్ జగ్‌కో చితాయా
దుఃఖీ దీన్‌కో అంగ్ అప్‌నే లగాయా
దియా సంగ్ సత్‌కామిలా సత్‌కా జీవన్
తేరే నామ్‌పర్ శీష్ తన్‌మన్ హై అర్పన్
ఝుకే రాధాస్వామి చరణ్ హఁస్‌తే హఁస్‌తే
తుఝే కహతె హై సబ్ నమస్తే నమస్తే.

# గురుస్తుతి

రాజులకే నీవు రాజువు నా సద్గురు స్వామి
హిత అహితముల హితమును గోరే
కారణ జన్ముడవీవే....నా సద్గురు స్వామి
పరమార్థమునకు భువిలో వెలసిన
సాధు రూపమే నీవు .. నా సద్గురు స్వామి
దీనుల దుఃఖము రూపము చేసి
రక్షించెడి ప్రభు నీవు ...నా సద్గురు స్వామి
జ్ఞాని, ధ్యాని, ఋషి ముని దేవుల
తల మనికమే నీవు....నా సద్గురు స్వామి
రాధాస్వామి పరమ దయాళ
శరణంటిని మము బ్రోవూ....నా సద్గురు స్వామి

—o—

# వందనా

చరణ చరణకీ వందనా నిత్ కోఈ ఔర్ నకామ్
గురు బసోచిత్ ఆయె మేరే తక్షదో నిజధామ్
తేరి శరణాగత్ హువా ఫిర్ కిస్‌కి రఖూఁ ఆస్
ఆస్‌తో తేరీ దయాకి జగ్‌సె రహు ఉదాస్
రూప్ ధ్యావూఁనామ్‌గావూఁ శబ్దరాతా మన్
ఆఠో యామ్ తెరాహి సుమిరన్ భాగ్ మేరాధన్
సీస్ పర్ నిజకర్ కమల్ ధర్ లియా చరణ్ లగాయ్
పతిత పాపి తర్‌గయా, గురుచరణ్ తేరి ఆయ్
ముక్తికీ నహి చాహ మన్‌మే భక్తి ప్యారి లాగ్
రాధాస్వామికీ దయాసే భాగ్య పూరణ్ జాగ్

# వందనా

చరణ శరుణు వందనాలు, లేదు మరి వేరే పని
చిత్త మందున గురుడు నిలిచెను, నొసగుము నిజ నామము
నీదు శరణాగతుడనైతిని, ఆశ లేదు మరెవరిపై
నీదు దయ నాశించెదను యీ జగముతో పని ఏలని
రూప ధ్యానము, నామ గానము శబ్దమయము మానసం
ఎల్లవేళల నీదు జపమే నాకు గల ధన ధాన్యము
శిరముపై కరకమల ముంచి చరణ సన్నిధి చేర్చుకో
శరణ మంది తరించినారు పతితులు మరి పాపులు
ముక్తి కోరుట లేదు మదిని భక్తి నొసగుము ప్రేమతో
రాధాస్వామి దయతో జాగృతి పొందెను నా భాగ్యము.

* * *